https://epaper.kalamnigha.in

కలం నిఘా

WWW.KALAMNIGHA.COM.

హైదరాబాద్ : గురువారం 21 మార్చి 2024

తెలుగు దినపత్రిక

సంపుటి: 13, సంచిక : 351, పేజీలు : 8, వెల :4/-

Published From: Hyderabad, Karimnagar, Nizambad, Warangal, Vijayawada, Tirupathi, Kurnool, Vishakapatnam




## మే 24కు పాలిసెట్ వాయిదా



హైదరాబాద్ మార్చి 20(నిఘా న్యూస్) సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ను వాయిదా వేస్తు న్నట్లు సాంకేతిక విద్యాశాఖ పేర్కొంది. షెడ్యూల్ ప్రకారం మే 17న పాలీసెట్ నిర్వహించాల్సి ఉన్నది. ఎంట్రెన్స్ టెస్ట్‌ను మే 24వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ, శిక్షణ మండలి కార్యదర్శి ఏ పుల్లయ్య తెలిపారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు ఏడు దశల్లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. తెలంగాణలో నాలుగో విడుతలో ఎన్నికలు జరుగనున్నాయి. నాలుగో విడుతలో మే 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్

మిగతా 2లో..





## తప్పించుకు తిరుగుతున్న కవిత భర్త అనిల్

- కవిత కేసులో అనిల్ సహకరించడం లేదు
- అనిల్ సహకరిస్తే కవిత త్వరగా బయటకు వస్తుంది
- బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్

2లో..

# కాంగ్రెస్ పాంచ్ న్యాయ్

## లోక్ సభ ఎన్నికలకు మేనిఫెస్టో రెడీ

- ఎస్సీ ఎస్టీ ఓబీసీల రిజర్వేషన్ల కల్పనపై 50 శాతం సీలింగ్ తొలగింపు
- జల్ జంగల్ జమీన్ పై చట్టబద్ధ హక్కులు
- పంట నష్టపోయిన 30 రోజుల్లో బీమా పరిహారం చెల్లింపు
- ప్రభుత్వంలో కాంట్రాక్టు ఉద్యోగ నియామకాలు నిలుపుదల
- యువతకు ఏడాది ఏడాదికి లక్ష, నెలకు 8500 చెల్లింపు
- ప్రతి పేద కుటుంబంలోని ఒక మహిళకు ఏడాదికి లక్ష
- మేనిఫెస్టోను ఆమోదించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ

న్యూఢిల్లీ మార్చ్ 20 (నిఘా న్యూస్) లోక్‌సభ ఎన్నికలు 2024 షెడ్యూల్ కూడా వెల్లడైన నేపథ్యంలో రాజకీయ పార్టీలన్నీ అభ్యర్థుల ఎంపికతో పాటు మేనిఫెస్టో రూపకల్పనపై దృష్టి సారించాయి. మేనిఫెస్టో విడుదలకు సంసిద్ధమయ్యాయి. తాజాగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను రూపొందించినట్టు లుస్తోంది. "పాంచ్ న్యాయ" పేరుతో ఐదు అంశాలతో కూడా మేనిఫెస్టోని ఖరారు చేసినట్టు తెలుస్తోంది. ఈ మేనిఫెస్టోకి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదం తెలిపింది.కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఐదు అంశాలు

### హిస్సేదారి న్యాయ్ ప్రకారం

సామాజిక, ఆర్థిక కుల గణనఎస్సీ ఎస్టీ ఓబీసీల రిజర్వేషన్ల కల్పనపై 50 శాతం సీలింగ్ తొలగింపు.ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కోసం స్పెషల్ బడ్జెట్జల్ జంగల్ జమీన్ పై చట్టబద్ధ హక్కులు. గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను షెడ్యూల్డ్

మిగతా 2లో..




## ప్రజాపాలన అంటే ఫక్తు రాజకీయమేనా!

కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్ మార్చి 20(నిఘా న్యూస్) రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. పంటలు ఎండుతున్నా పట్టించుకోలేదని వడగళ్లు ముంచెత్తినా కన్నెత్తి చూడటం లేదని విమర్శించారు. దిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు తప్ప గల్లీలో రైతుల కన్నీళ్లు కనిపించవా వాళ్ల ఆర్తనాదాలు వినిపించవా ఎన్నికల గోల తప్ప ఎన్నో కష్టాలు పడుతున్న శ్రామికులపై కనికరం లేదా సీట్లు, ఓట్ల పంచాయితీ తప్ప అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా అంటూ విమర్శలు సంధించారు. ప్రజాపాలన అంటే 24/7

మిగతా 2లో..




2లో..

## మళ్లీ సొంతగూటికి మాజీ గవర్నర్ తమిళిసై

## తెలంగాణ గవర్నర్‌గా రాధాకృష్ణన్

హైదరాబాద్ మార్చి 20(నిఘా న్యూస్) తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ప్రస్తుతం ఝార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్, అదనంగా

మిగతా 2లో..

- ప్రమాణ స్వీకారానికి హాజరైన సిఎం రేవంత్ మంత్రులు
- ఇప్పటి వరకు బాధ్యతలు చేపట్టిన ముగ్గురు కూడా తమిళనాడు వారే






## తొలి విడత 102 లోక్‌సభ స్థానాలకు నోటిఫికేషన్

ఎప్రిల్ 19న జరిగే ఎన్నికలకు నామినేషన్లు షురూ

న్యూఢిల్లీ మార్చి 20(నిఘా న్యూస్) ఏప్రిల్ 19న పోలింగ్ జరగనున్న లోక్‌సభ తొలి విడత ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ జారీతో బుధవారం నుంచే నామినేషన్‌ల పక్రియ ప్రారంభం అయ్యింది. బీహార్ మినహా తొలి విడత

మిగతా 2లో..

## ఇద్దరు చిన్నారులను హత్య చేసిన వ్యాపారి ఎన్‌కౌంటర్



2లో..

## 46 మంది వాలంటీర్ల తొలగింపు



నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు ముఖ్య ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా

విజయవాడ మార్చి 20(నిఘా న్యూస్) ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేశ్‌కుమార్ మీనా అన్నారు. ఇప్పటి వరకు 46 మంది వాలంటీర్లు, ఒప్పంద ఉద్యోగులను విధుల నుంచి తొలగించా మన్నారు. వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గంటే తీవ్ర చర్యలు ఉంటాయని మరోమారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో 144 సెక్షన్ అమలవుతోందని, ఎలాంటి కార్యక్ర మం అయినా అనుమతులు తీసుకోవాల్సిందేనని పేర్కొ న్నారు. రాజకీయ పార్టీలు సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకు 392 దరఖాస్తులు పరిష్కరించాం. వాలంటీర్లు, ఒప్పంద ఉద్యోగులపై

మిగతా 2లో..

## బ్యాంకుల్లో అనుమానాస్పద లావాదేవీలపై నిఘా

రాష్ట్రాల ఎన్నికల అకారులను ఆదేశించిన కేంద్ర ఎన్నికల సంఘం




న్యూఢిల్లీ మార్చ్ 20 (నిఘా న్యూస్) సార్వత్రిక ఎన్నికల సంరంభానికి తెర లేచింది. ఈ నేపథ్యంలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వివిధ పార్టీలు, అభ్యర్థులు డబ్బు విరివిగా పంపిణీ చేసే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల ప్రక్రియ సాగుతున్న వేళ, బ్యాంకుల్లో అనుమానాస్పదంగా సాగే ఆర్థిక లావాదేవీలపై నిఘా పెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈ

మిగతా 2లో..

## కిషన్ రెడ్డి ఓటమే రేవంత్ లక్ష్యం

బిఆర్ఎస్ లో ఫలించని భుజగింపులు

కాంగ్రెస్ బాట పట్టనున్న ఎమ్మెల్యేలు

సికింద్రాబాద్ బరిలో దానంను నిలిపేందుకు కసరత్తు



2 లో..

# కాంగ్రెస్ పాంచ్ న్యాయ్

మొదటిపేజీ తరువాయి..
ఏరియాలో గుర్తింపు

**కిసాన్ న్యాయ్ లో భాగంగా**

స్వామినాథన్ ఫార్ములా ప్రకారం పంటలకు గిట్టుబాటు ధర చట్టబద్ధత రుణమాఫీ కమిషన్ ఏర్పాటు. పంట నష్టపోయిన 30 రోజుల్లో బీమా పరిహారం చెల్లింపు గ్యారెంటీ. రైతులు లబ్ధి పొందేలా ఎగుమతి దిగుమతి విధానం వ్యవసాయ పరికరాలపై జీఎస్టి మినహాయింపు.

**శ్రామిక్ న్యాయ్ లో**

రైట్ టు హెల్త్ చట్టం, రోజుకు 400 రూపాయల కనీస వేతనం– ఉపాధి హామీ పథకంలో సైతం, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం అమలు అసంఘటిత రంగ కార్మికులకు జీవిత బీమా యాక్సిడెంట్ భీమ. ప్రభుత్వంలో కాంట్రాక్టు ఉద్యోగాల నియామకాలు నిలుపుదల యువ న్యాయ్ లో భాగంగా కేంద్రాన్ని ప్రభుత్వంలో 30 లక్షల ఉద్యోగాల భర్తీ యువతకు ఏడాది అప్రెంటి షిప్ ఏడాదికి లక్ష రూపాయలు, నెలకు 8500 చెల్లింపు. పేపర్ లీక్ అరికట్టేందుకు కఠినమైన చట్టం. గిగ్ వర్కర్ల సామాజిక భద్రతకు చర్యలు. యువత స్టార్టప్ కోసం ఐదు వేల కోట్ల నిధి కేటాయింపు.

**నారీ న్యాయ పేరుతో**

ప్రతి పేద కుటుంబంలోని ఒక మహిళకు ఏడాదికి లక్ష రూపాయలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు. ఆశ అంగన్వాడి మిడ్ డే మీల్ వర్కర్స్ కు డబుల్ శాలరీ కాంట్రిబ్యూషన్ మహిళల హక్కుల రక్షణ కోసం అధికారి మైత్రి ఏర్పాటు. వర్కింగ్ విమెన్ కోసం సావిత్రి బాయి పూలే పేరుతో రెట్టింపు హాస్టల్స్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ తన మైనిఫెస్టోలో పేర్కొంది.

# మే 24కు పాలిసెట్ వాయిదా

మొదటిపేజీ తరువాయి..
జరుగనుండగా ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనున్నది. 26న నామినేషన్ల పరిశీలన, 29 వరకు ఉపసంహరణకు గడువు ఇచ్చింది.

## తప్పించుకు తిరుగుతున్న
# కవిత భర్త అనిల్

నిజామాబాద్ మార్చి 20 (నిఘా న్యూస్) దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై బీజేపీ నేత, ఎంపీ అర్వింద్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. కవిత త్వరగా బయటకు రావాలంటే ఆమె భర్త అనిల్ ఈడీకి సహకరించాలని అన్నారు. ఈడీ విచారణకు పిలిస్తే హాజరు కాకుండా అనిల్ తప్పించుకుని తిరుగుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఒప్పందం లేదని కవిత అరెస్ట్‌తో తేలిపోయిందని అర్వింద్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఐదేళ్లపాటు కొనసాగాలని కోరుకుంటున్నానని, ఆరు గ్యారంటీలు అమలు చేశాకనే రేవంత్ రెడ్డి సీఎం పీఠాన్ని వీడాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతోనే బీజేపీకి పోటీ అని, రాష్ట్రంలోని 16 లోక్‌సభ స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ డిపాజిట్ కోల్పోతుందని అన్నారు. ఒక్క మెదక్ పార్లమెంట్ సీటులో మాత్రమే బీఆర్ఎస్‌కు డిపాజిట్ దక్కుతుందని అర్వింద్ వ్యాఖ్యానించారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ రీ ఓపెన్ చేపించే బాధ్యత తనదని, అవసరమైతే రైతులకు పేపర్ రాసిస్తానని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన నెలలోపు నిజాం షుగర్ ఫ్యాక్టరీ తిరిగి తెరిపిస్తానని ఆయన వాగ్దానం చేశారు.
ప్రజాపాలన అంటే...

## ఫక్తు రాజకీయమేనా!
# మొదటిపేజీ తరువాయి

మొదటిపేజీ తరువాయి..
ఫక్తు రాజకీయమేనా పార్టీ ఫిరాయింపులపై ఉన్న దృష్టి పంటనష్టంపై లేదెందుకు దెబ్బతిన్న పంటలను పరిశీలించే తీరిక లేదా హైకమాండ్ చుట్టూ చక్కర్లు కొడుతున్న మీకు రైతుల సమస్యలు వినే ఓపిక లేదా ఇంతకాలం పచ్చని పైర్లు ఎండుతున్నా సాగునీరు ఇవ్వడం చేతకాలేదు. ఇప్పుడు నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలన్న మనసు రావడం లేదా? అన్నదాతలకు జరుగుతున్న అన్యాయంపై భారాస పోరాడుతూనే ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# తెలంగాణ గవర్నర్‌గా రాధాకృష్ణన్

మొదటిపేజీ తరువాయి..
తెలంగాణ బాధ్యతలు స్వీకరించారు. రాధాకీష్ణన్ తెలంగాణకు ఇప్పుడు మూడో గవర్నర్ కావడం విశేషం. ఇప్పటి వరకు బాధ్యతలు చేపట్టిన ముగ్గురు కూడా తమిళనాడు వారే కావడం మరో విశేషం. తమిళిసై రాజీనామా నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆయన్ను నియమించిన విషయం తెలిసిందే. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. 1957 మే 4న జన్మించిన సీపీ రాధాకృష్ణన్ తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి రెండు సార్లు భాజపా తరుపున ఎంపీగా ఎన్నికయ్యారు. తమిళనాడు భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగానూ పనిచేశారు. 2016 నుంచి 2019 వరకు ఆల్ ఇండియా కాయర్ బోర్డ్ ఛైర్మన్‌గా సేవలందించారు. తమిళనాడు భాజపా సీనియర్ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి ఝార్ఖండ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెలంగాణతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. రెండు చోట్లా పూర్తిస్థాయి గవర్నర్లను నియమించేంత వరకూ సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు నిర్వర్తిస్తారని రాష్ట్రపతి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఇప్పటి వరకు తెలంగాణ గవర్నర్లుగా పనిచేసిన ఈఎస్ఎల్ నరసింహన్, తమిళిసై సౌందర రాజన్ తోపాటు ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన సీపీ రాధాకృష్ణన్ ముగ్గురూ తమిళనాడు వారే కావడం గమనార్హం.

## బ్యాంకుల్లోఅనుమానాస్పద
# లావాదేవీలపై నిఘా

మొదటిపేజీ తరువాయి..
విషయమై అన్ని రాష్ట్రాల ఎన్నికల ప్రధానాధికారుల (సీఈఓ)కు ఉత్తర్వులు జారీ చేసింది. రెండు నెలల్లో రూ.లక్ష పై చిలుకు డిపాజిట్, విత్ డ్రా చేసిన అకౌంట్స్, ఒకే జిల్లాలో పలువురికి ఆన్ లైన్‌లో నగదు బదిలీ చేసిన ఖాతాల వివరాలను సేకరించాలని పేర్కొంది.వివిధ బ్యాంకుల్లో రూ.లక్షకు మించి డిపాజిట్ చేసిన అభ్యర్థి, ఆ అభ్యర్థి కుటుంబ సభ్యులు, పార్టీల ఖాతాల వివరాలను సేకరించాలని సీఈఓలను ఈసీ ఆదేశించింది. రూ.10 లక్షలు డిపాజిట్ చేసిన ఖాతాల వివరాలను ఆదాయం పన్ను విభాగం అధికారులకు అందజేయాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారులు అన్ని బ్యాంకుల నుంచి సమాచారం తెప్పించుకోవాలని, ఆ డేటాలో అనుమానాస్పద మైన లావాదేవీలు ఉంటే వాటి వివరాలను ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు ఇవ్వాలని పేర్కొంది. ఎన్నికల వేళ అనుమానాస్పద లావాదేవీలను గుర్తించడానికి బ్యాంకులు అదనపు సిబ్బందిని నియమించాల్సి ఉంటుంది.






# మళ్లీ సొంతగూటికి తమిళిసై

చెన్నై,మార్చి20(నిఘా న్యూస్): తెలంగాణ గవర్నర్ పదవికి రాజీనామా చేసిన తమిళిసై సౌందర రాజన్ మళ్లీ పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. తిరిగి సొంతగూటికి చేరారు. చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీలో చేరిపోయారు. తమిళిసైకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై కాషాయ కండువా కప్పారు. గతంలో తమిళిసై బీజేపీలో క్రియాశీలకంగా వ్యవహరించారు. తమిళనాడు బీజేపీ అధ్యక్ష బాధ్యతలు నిర్వహించారు. 2019 ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేశారు. అయితే తమిళిసై ఆ ఎన్నికల్లో ఓడిపోయారు. ఇప్పుడు సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే తెలంగాణ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. తమిళనాడులో బలపడేందుకు బీజేపీ అనేక ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీని విస్తరించేందుకు చర్యలు చేపట్టింది. బలమైన నేతలను లోక్ సభ ఎన్నికల బరిలో దింపాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలోనే తమిళిసైని తిరిగి పార్టీలోకి తీసుకొచ్చింది. తన రాజకీయ రీఎంట్రీ పై తమిళిసై స్పందించారు. భవిష్యత్ కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తానని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజా సేవ చేయాలన్న లక్ష్యంతో తిరిగి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చాయనని స్పష్టం చేశారు.తమిళిసై తిరిగి బీజేపీలో చేరడంపై ఆ పార్టీ తమిళనాడు అధ్యక్షుడు అన్నామలై హర్షం వ్యక్తం చేశారు. కేంద్రంలో ముచ్చటగా మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీయే 400 ఎంపీ సీట్లు కైవసం చేసుకుంటుందని స్పష్టం చేశారు.

# తొలి విడత102 లోక్‌సభ స్థానాలకు నోటిఫికేషన్

మొదటిపేజీ తరువాయి..
లోక్‌సభ ఎన్నికలు జరిగే మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నామినేషన్ దాఖలుకు ఈ నెల 27 వరకు అవకాశం ఇచ్చారు. బీహార్‌లో మాత్రం మార్చి 28 వరకు నామినేషన్‌ల దాఖలుకు అవకాశం కల్పించారు. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్చి 28న నామినేషన్‌ల స్క్యూటినీ నిర్వహించనున్నారు. బీహార్‌లో మార్చి 30న నామినేషన్‌ల స్క్యూటినీ జరగనుంది. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్చి 30 నామినేషన్‌ల ఉపసంహరణకు తుదిగడువు. బీహార్‌లో నామినేషన్‌ల ఉపసంహరణకు ఏప్రిల్ 2 వరకు అవకాశం ఇచ్చారు. జూన్ 6తో సాధారణ ఎన్నికల ప్రక్రియ సంపూర్ణంగా ముగియనుంది. తొలి విడతలో 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అందులో తమిళనాడులోని మొత్తం 39 స్థానాలు, రాజస్థాన్‌లోని 12 స్థానాలు, ఉత్తరప్రదేశ్‌లోని 8 స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని 6 స్థానాలు, ఉత్తరాఖండ్, అసోం, మహారాష్ట్రల్లోని ఐదేసి స్థానాలు, బీహార్‌లోని నాలుగు స్థానాలు, పశ్చిమబెంగాల్‌లోని మూడు స్థానా లు, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయల్లోని రెండేసి స్థానాలు, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్ దీవులు, జమ్మూకశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లోని ఒక్కో స్థానం ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16న షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్, జూన్ 1న తుది విడత పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాలతోపాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# కేంద్ర మంత్రి పశుపతి కుమార్ రాజీనామా!

న్యూఢల్లీ,మార్చి20(నిఘా న్యూస్): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బీజేపీలో బిగ్ షాక్ తగిలింది. బిహార్ లో లోక్ సభ ఎన్నికల్లో సీట్ల పంపకం విషయంలో తమకు అన్యాయం జరిగిందంటూ.. రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ అధ్యక్షుడు పశుపతి కుమార్ పరాస్ తన కేంద్ర మంత్రి పదవికి ఆయన రాజీనామా చేశారు. పశుపతి కుమార్ పరాస్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదం తెలిపారు. ఆయితే ఆయన రాజీనామాతో ఖాళీగా మారిన కేంద్ర మంత్రి పదవీ బాధ్యతలను.. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఎన్డీయే కూటమి నుంచి వైదొలిగి పరాస్.. త్వరలోనే విపక్ష ఆర్జేడీ కూటమిలో చేరనున్నట్లు సమాచారం. లోక్ సభ ఎన్నికల వేళ బిహార్ లో బీజేపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ అధ్యక్షుడు పశుపతి కుమార్ పరాస్ ఎన్డీయే కూటమి నుంచి ఓదొలుతున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం తన కేంద్ర మంత్రి పదవికి కూడా రాజీనామా చేస్తూ.. రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. పరాస్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదం తెలిపారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుకు పరాస్ మంత్రిత్వ శాఖ బాధ్యతలను అధనంగా అప్పగిస్తున్నట్లు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఎన్డీయే కూటమి నుంచి బయటకు వచ్చిన పశుపతి పరాస్ త్వరలోనే ఆర్జేడీ కూటమిలో చేరి హాజీపూర్ నుంచి చిరాగ్ పై పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది.పొత్తులో భాగంగా బిహార్ లో ఎన్డీయే కూటమి చిరాగా పాశ్వాన్ నేతృత్వంలోని ఎల్జేపీ (రాంవిలాస్) పార్టీకి 5 సీట్లు కేటాయించింది. దీనిపై పశుపతి ఆసంతృప్తిని వ్యక్తం చేశారు. బీహార్ లో తమకు 5 ఎంపీ సీట్లు ఉన్నాసరే పొత్తులో భాగంగా తమకు బీజేపీ ఒక్కసీటు ఇవ్వకుండా పక్కన పెట్టిందని.. దాని కారణంగానే తాను కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ప్రధాని మోదీ ఓ గొప్ప నేత అని తాను ఎప్పుడూ.. మోదీకి రుణపడి ఉంటానన్నారు. అయితే ప్రస్తుతం పశుపతి పరాస్ ఎన్డీయే కూటమి నుంచి బయటకు రావడంతో.. ఆయన బిహార్ ప్రతిపక్ష కూటమి అయిన ఆర్జేడీలో చేరాలనుకుంటే.. మేము స్వాగతం చెప్పడానికి రెడీగా ఉన్నామని ఆ పార్టీ నేత తేజ్ ప్రతాప్ యాదవ్ అన్నారు.

# కెసిఆర్ ఫామ్‌హౌజ్‌కు అనుకూలంగా ట్రిపుల్ ఆర్ రోడ్డు

**భూములు కోల్పోయిన రైతుల ఆందోళన**

సిద్దిపేట,మార్చి20(నిఘా న్యూస్): కెసిఆర్ ఫామ్‌హౌజ్‌కు అనుకూలంగా ట్రిపుల్ ఆర్ రోడ్డు వేస్తున్నారని, దీనిని అడ్డుకుని అలైన్‌మెంట్ ఆపాలని భూములు కోల్పోయిన రైతుల ఆందోళన గజ్వేల్ ఆర్డీవో ఆఫీస్ ముందు రైతులు ధర్నా చేపట్టారు. గజ్వేల్ నియోజకవర్గ పరిధిలో ట్రిబుల్ ఆర్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయామని వాపోయారు. గజ్వేల్ నియోజకవర్గంలో ట్రిబుల్ ఆర్ కు సంబంధించి అలైన్‌మెంట్ వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. ఈ అలాట్మెంట్ మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ కు అనుకూలంగా చేసుకున్నారని కేసీఆర్ దత్తత గ్రామం నర్సన్నపేట గ్రామస్థులు ఆరోపించారు. ఎకరానికి 7 లక్షల 50 వేల రూపాయలు ఇస్తామని.. ఇవ్వడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్డీఓ ఆఫీస్ గేటు ముందు కలెక్టర్ డౌన్ డౌన్, ఆర్డీవో డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజేప్పే ప్రయత్నం చేశారు. అయినా తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుంచి కదిలేదే లేదని.. తమకు న్యాయం చేయకపోతే ఊరుకోమని హెచ్చరించారు.

# పెద్దిరెడ్డి నోరు అదుపులో పెట్టుకో

**టిడిపి నేత అచ్చన్నాయుడు వార్నింగ్**

అమరావతి,మార్చి20(నిఘా న్యూస్): టీడీపీ అధినేత చంద్రబాబును రాజకీయ వికలాంగుడంటూ ప్రభుత్వ సలహాదారు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఏపీ టీడీపీ చీఫ్ కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. పెద్దిరెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. చంద్రబాబు రాజకీయ వికలాంగుడంటూ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెద్దిరెడ్డి అధికారమదంతో కన్నూమిన్నూ కానకుండా మాట్లాడుతున్నారన్నారు. మాఫియాల పొత్తు లేకుండా పెద్దిరెడ్డి నిలబడగలడా అని ప్రశ్నించారు. టీడీపీ పొత్తులు బహిరంగం ` జగన్ రెడ్డివి చీకటి పొత్తులంటూ వ్యాఖ్యలు చేశారు. ఓటమి భయంతోనే పెద్దిరెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఘోర పరాజయం తప్పదని అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు చేశారు.

## ఇద్దరు చిన్నారులను
# హత్య చేసిన వ్యాపారి ఎన్ కౌంటర్

ఉత్తరప్రదేశ్, మార్చి 20(నిఘా న్యూస్) ఇప్పటి వరకు యోగి ప్రభుత్వం సుమారు 200 మందిని ఎన్ కౌంటర్ చేసింది. సర్కారు తీరుతో భయపడుతున్న నేరస్తులు జైళ్లలోంచి బయటకు వచ్చేందుకు కూడా జంకుతున్నారు. ఉత్తరప్రదేశ్ లో ఎన్ కౌంటర్లు ఆగడం లేదు. ఈ విషయంలో ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నా యోగి ఆదిత్య నాథ్ సర్కార్ పట్టించుకోవడం లేదు. నేరస్తులను ఏరివేస్తూనే ఉంది. ఇటీవల ఆడుకుంటున్న ఇద్దరు పిల్లలను హత్య చేసిన నిందితుడిని పోలీసులు కాల్చి చంపారు. యూపీలో యోగి సీఎం అయిన తర్వాత నేరస్తులను ఏరివేసే పని చేపట్టారు. గ్యాంగ్ స్టర్లు, మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్, రౌడీల లిస్ట్ తీసి వరుసగా ఎన్ కౌంటర్ చేస్తున్నారు. అత్యాచారాలకు పాల్పడే వారిని వదలడం లేదు. ఆరోగ్యం విషమం ఇప్పటి వరకు యోగి ప్రభుత్వం సుమారు 200 మందిని ఎన్ కౌంటర్ చేసింది. సర్కారు తీరుతో భయపడుతున్న నేరస్తులు జైళ్లలోంచి బయటకు వచ్చేందుకు కూడా జంకుతున్నారు. చాలా మంది ఇప్పటికే అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో యూపీలో మరో ఎన్ కౌంటర్ జరిగింది. రాష్ట్రంలోని లక్నోలో బాబా కాలనీలో ఓ వ్యాపారి ఇంట్లో 12, 8 ఏళ్ల వయస్సున్న ఇద్దరు అన్నదమ్ములు ఆడుకుంటుండగా వ్యాపారి వారిని దారుణంగా హత్య చేశాడు. కత్తితో గొంతు కోసి చంపాడు. ఘటన తర్వాత అతడు అక్కడి నుంచి పారిపోయాడు. ఆగ్రహం చెందిన స్థానికులు వ్యాపారి దుకాణాన్ని దహనం చేశారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకున్న లక్నో పోలీసులు నిందితుడి కోసం గాలింపు చేపట్టగా.. వారిపై అతడు కాల్పులకు దిగాడు. పోలీసులు కూడా ఎదురుకాల్పులకు దిగి నిందితుడిని ఎన్ కౌంటర్ చేశారు. కాగా, వ్యాపారి ఇద్దరు చిన్నారులను ఎందుకు హత్య చేశాడనే విషయమై ఇంకా వివరాలు వెల్లడి కాలేదు.

# 46 మంది వాలంటీర్ల తొలగింపు

మొదటిపేజీ తరువాయి..
ఎక్కువ గా ఫిర్యాదులు వచ్చాయి. ప్రభుత్వ భవనాలపై నేతల ఫొటోలు, ప్రకటనలు తొలగించాలని ఆదేశించాం. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులతో కలిసి తిరగకూడదు. ఎప్పటికప్పుడు ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తుంది. సీ విజిల్ యాప్‌లో నమోదైన ఫిర్యాదులపై 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటున్నాం. సీ విజిల్ ద్వారా ఎవరైనా ఫొటో, వీడియో తీసి పంపవచ్చు. ఇప్పటి వరకు 1.99 లక్షల పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగ్‌లు తొలగించాం. 385 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశాం. 3 రోజుల్లో రూ.3.39 కోట్ల విలువైన నగదు, మద్యం స్వాధీనం చేసుకున్నాం. ప్రస్తుతం తనిఖీల్లో 173 బృందాలు పాల్గొంటున్నాయి. పవన్ కల్యాణ్ గాజు గ్లాసు చూపించిన అంశంపై నిషేధం లేదు. ఎవరైనా రాజకీయ ప్రకటనలు చేసుకోవచ్చు. పూర్తిగా పరిశీలించి అంశం ఆధారంగా నిర్ణయం ఉంటుంది. రాజకీయ హింస జరగకుండా చూడాలన్నదే మా లక్ష్యం. హింస రహిత, రీపోలింగ్ లేని ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గిద్దలూరు, ఆళ్లగడ్డలో రాజకీయ హత్యలు జరిగాయి. ప్రకాశం, నంద్యాల, పల్నాడు ఎస్పీలతో మాట్లాడుతాం. ఎస్పీల వివరణతో పాటు నివేదిక చూశాక చర్యలు తీసుకుంటాం. డీఎస్సీ వాయిదా వేయాలని వెయ్యికి పైగా ఫిర్యాదులు వచ్చాయి. డీఎస్సీ నియామకంపై ఎన్నికల కమిషన్‌కు పంపిస్తున్నాం. ఈసీ నుంచి అనుమతి వస్తేనే డీఎస్సీ పరీక్ష జరుగుతుందని సీఈవో స్పష్టం చేశారు.

# ఎన్నికల ముందు ఉచిత హామీలపై పిల్

విచారణకు స్వీకరించిన సుప్రీం
న్యూఢల్లీ,మార్చి20(నిఘా న్యూస్): ఏప్రిల్ 19 నుంచి ప్రారంభమయ్యే సార్వత్రిక ఎన్నికలకు ముందు కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచితాలను వాగ్దానం చేసే పద్ధతికి వ్యతిరేకంగా దాఖలైన పిల్‌ను గురువారం విచారణకు లిస్ట్ చేయడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది. ఎన్నికల ముందు ఉచిత హామీలిచ్చే రాజకీయ పార్టీల ఎన్నికల చిహ్నాలను స్తంభింపజేయడానికి, అటువంటి రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసేలా ఎన్నికల కమిషన్‌కు సూచనలు ఇవ్వాలని పిల్ దాఖలు చేశారు. ''ఇది ముఖ్యమైనది. మేము దీన్ని రేపు బోర్డులో ఉంచుతాము'' అని ప్రధాన న్యాయమూర్తి డి వై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబి పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం బుధవారం తెలిపింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం ఉందని న్యాయవాది, పిల్ పిటిషనర్ అశ్విని ఉపాధ్యాయ్ తరపు సీనియర్ న్యాయవాది విజయ్ హన్సారియా చేసిన విన్నపాన్ని సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నందున ఓటర్ల నుంచి అనవసర రాజకీయ ఆదరణ పొందేందుకు ప్రజాకర్షక చర్యలపై పూర్తి నిషేధం విధించాలని, ఎన్నికల కమిషన్ తగిన నిరోధక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికలకు ముందు ఉచిత హామీలు ఓటర్లను అనవసరంగా ప్రభావితం చేస్తాయని, ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతను దెబ్బతీస్తుందని ప్రకటించాలని కోర్టును పిల్ పేర్కొంది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఉచితాలను అందజేస్తూ ఓటర్లను ప్రభావితం చేసే రాజకీయ పార్టీల ధోరణి ప్రజాస్వామ్య విలువల మనుగడకే పెను ముప్పుగా పరిణమించడమే కాకుండా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తోందని పిటిషనర్ వాదించారు. ''ఈ అనైతిక ఆచారం అధికారంలో కొనసాగడానికి ఖజానా ఖర్చుతో ఓటర్లకు లంచాలు ఇవ్వడం లాంటిది. ప్రజాస్వామ్య సూత్రాలను పరిరక్షించడానికి దీనిని నివారించాలి'' అని పిల్ పేర్కొంది. రాష్ట్ర పార్టీగా గుర్తింపు కోసం షరతులతో వ్యవహరించే ఎన్నికల చిహ్నాలు (రిజర్వేషన్ %డ% కేటాయింపు) ఆర్డర్ 1968లోని సంబంధిత పేరాగ్రాఫ్‌లలో '' ఎన్నికల ముందు ప్రజా నిధి నుండి అహేతుకమైన ఉచితాలను రాజకీయ పార్టీ వాగ్దానం/పంపిణీ చేయకూడదు'' అనే అదనపు షరతును చేర్చడానికి ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని పిటిషన్ కోరింది. ఎన్నికలకు ముందు ప్రభుత్వ నిధుల నుంచి ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా.. ప్రైవేట్ వస్తువులు లేదా సేవల వాగ్దానం లేదా పంపిణీ రాజ్యాంగం విరుద్ధమని.. ఆర్టికల్ 14తో సహా అనేక అధికరణలను ఉల్లంఘించినట్లు ప్రకటించాలని పిటిషనర్ సుప్రీంకోర్టును కోరారు. దేశంలో ఎనిమిది జాతీయ రాజకీయ పార్టీలు, 56 రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన పార్టీలు ఉన్నాయి. గుర్తింపు లేని రాజకీయ పార్టీల సంఖ్య దాదాపు 2,800. 18వ లోక్‌సభకు ఏడు దశల ఎన్నికలు ఏప్రిల్ 19న ప్రారంభమై జూన్ 1న ముగుస్తాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో తొలి దశలో పోలింగ్ జరగనున్న 102 పార్లమెంట్ నియోజకవర్గాలకు నామినేషన్ ప్రక్రియ బుధవారం నోటిఫికేషన్ జారీతో ప్రారంభమైంది.



# కిషన్ రెడ్డి ఓటమే రేవంత్ లక్ష్యం

హైదరాబాద్ మార్చి20(నిఘా న్యూస్) రానున్న వారంత రోజుల్లో తెలంగాణ కాంగ్రెస్‌లోకి మరిన్న చేరికలు ఉంటాయని భావిస్తున్నారు. ప్రధానంగా పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేలు చేరబోతున్నారని సంకేతాలు వస్తున్నాయి. తాజాగా చేరిన దానం నాగేందర్‌ను సికింద్రాబాద్ పార్లమెంట్ బరిలో నిలపాలని కాంగ్రెస్ యోచిస్తున్నట్లు సమాచారం. బిజెపికి చెందిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఓటమి లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. దానం నాగేందర్ అయితేనే కిషన్ రెడ్డిని ఓడిరచవచ్చని రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. అందుకే తొలుత దానంను చేర్చుకునేందుకు పావులు కదిపారు.ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానంతో చర్చించి ఖరారు చేసే పనిలో రేవంత్ ఢల్లీవెళ్లారు. ఇప్పటివరకు కేవలం మాజీలకు మాత్రమే పరిమితమైన వలసలు సిట్టింగ్‌ల వరకు వచ్చేశాయి. రేవంత్ సర్కార్ కూలిపోతుందంటూ చేసిన వ్యాఖ్యలు సీఎం రేవంత్ రెడ్డిని అలర్ట్ చేసినట్టు కనిపిస్తున్నాయి. సిట్టింగ్ ఎంపీలు వెంకటేష్ నేత, పసునూరి దయాకర్, రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. లోక్‌సభ ఎన్నికల ముందు వారు పార్టీ మారడం అంత కలవర పెట్టే విషయం కాదు. కానీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా పార్టీ మారడం పార్టీ పెద్దలను ఆందోళనకి గురి చేస్తోంది. ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ స్పీకర్ కి ఫిర్యాదు చేశారు. మరోవైపు దానం బాటలోనే ఇంకెంతమంది ఎమ్మెల్యేలు పార్టీని వీడతారో అనే భయం బిఆర్ఎస్‌లో మొదలైంది. దానం నాగేందర్‌ను సికింద్రాబాద్ నుంచి ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టాలన్న ఆలోచన కారణంగా ముందుగా పార్టీలో చేర్చుకున్నారని ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకునే ఉద్దేశంతో చాలా మందితో సంప్రదింపులు జరిపినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యేలకు ఉన్న వివిధ రకాల వ్యాపార సమస్యలు, ఇతర అంశాల ఆధారంగా కాంగ్రెస్ నుంచి వస్తున్న ఒత్తిడితో ఎక్కువ మంది పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. దీంతో ఎమ్మెల్యేల కదలికలపై బీఆర్ఎస్ హైకమాండ్ పరిశీలన చేస్తోంది. ఫిరాయిస్తారు అని అనుమానం ఉన్న ఎమ్మెల్యేలను కేటీఆర్, హరీష్ రావులు బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ అధికారంలో లేకపోతే ఎలాంటి బుజ్జగింపులు అయినా పని చేయడం కష్టమన్న వాదన ఉంది. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీల్ని రెండుసార్లు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ తమ పార్టీలో విలీనం చేసుకున్నారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలో బీఆర్ఎస్‌కు అరకొర మెజార్టీ లభించింది. ఆ సమయంలో ఓటుకు నోటు కేసు బయటపడటంతో ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించి.. ఇతర పార్టీల ఎమ్మెల్యేల ను బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు కేసీఆర్. ఆ సమయంలో ప్రజల మద్దతు లభించింది. దీనికి సాక్ష్యంగా 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల ద్వారా తేలిపోయింది. పార్టీ ఫిరాయించిన వారిలో ఒకరిద్దరు తప్ప అందరూ గెలిచారు. కానీ రెండోసారి భారీ మెజార్టీతో గెలిచినప్పటికీ కేసీఆర్ మరోసారి కాంగ్రెస్ ఎమ్మెల్యేల్ని విలీనం చేసుకున్నారు. ఆ సమయంలో ప్రజల మద్దతు లభించ లేదు. ఈ ఫిరాయింపు దారులంతా ఇటీవల ఎన్నికల్లో ఓడిపోయారు. రెండు సార్లు కాంగ్రెస్ ఎల్పీల్ని విలీనం చేసుకున్నా తమ పార్టీ గెలిచిందని ఫిరాయింపుల ద్వారా ఏమీ జరగదని,రేవంత్ రెడ్డి సీఎంగా ఎన్నికయిన తర్వాత ప్రకటించారు. అయితే తమ ప్రభుత్వాన్ని జోలికి వస్తే మాత్రం ఊరుకునేది లేదన్నారు. అయితే రేవంత్ రెడ్డి ఆ మాటలన్న తర్వాత కూడా ప్రభుత్వ మనుగడపై అదే పనిగా బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కడియం శ్రీహరి లాంటి కీలక నేతలు తరచూ లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఉండదని చెబుతున్నారు. హస్తం నేతల్ని డిఫెన్స్ లో పడేయడానికి త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుంది అంటూ వారు చేసిన కామెంట్స్ చేస్తున్నారు. దీనిపై రేవంత్ రెడ్డి ఇటీవలి కాలంలో తీవ్రంగా స్పందిస్తున్నారు. మానవ బాంబులు అవుతామని కూడా ప్రకటించారు. ఇప్పుడు అదే కారణం చూపించి పార్టీ నేతల్ని.. బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తు న్నారని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక పాడి కౌశిక్ రెడ్డి నాలుగు అడుగులు ముందుకు వేసి మరింత రెచ్చగొట్టినట్టు వ్యాఖ్యలు చేయడం గమనార్హం. జంపింగ్‌ల విషయంలో బీ ఆర్ ఎస్ చేసిన తప్పే మీరూ చేస్తారా అంటూ మాజీ ఎంపి వినోద్ ప్రశ్నించారు. మేము తప్పు చేశాము అని స్వయంగా ఒప్పుకున్నట్లు అయింది. కానీ ప్రభుత్వాన్ని పడగొడతాము అని నేరుగా హెచ్చరికలు జారీ చేసిన తర్వాత.. అదే బాటలో వెళ్లకుండా ఎలా ఉంటారన్నది సహజంగా వచ్చే ప్రశ్న. ప్రభుత్వాన్ని కాపాడుకోలేక పోవడం రేవంత్ రెడ్డి చేతకానితనం అవుతుంది. ఇదే అవకాశాన్ని ఉపయోగించుకుని రేవంత్ రెడ్డి తన ప్రతాపం చూపిస్తున్నారు. అందుకే చేరికలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నారు. మా ప్రభుత్వాన్ని కూల్చాలని ప్రయత్నం చేస్తే ఏం చేయాలో మాకు కూడా వ్యూహం ఉందంటూ రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్ చేశారు. మేము మొదలుపెడితే మీ పార్టీలో ముగ్గురు లేదా నలుగురు మాత్రమే మిగులుతారని హెచ్చరించారు. చెప్పినట్టే వలసలకు గేట్లు ఎత్తారు. ఆ విషయం స్వయంగా రేవంత్ రెడ్డే చెప్పారు. ఈ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గేట్లు తెరిచింది.

# కాంగ్రెస్ లో చేరిన వెల్దేవి బిఆర్ఎస్ నేతలు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సామేల్



**అడ్డగూడూరు, మార్చి 20 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండలలోని వెల్దేవి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి అడ్డగూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచకొండ సతీశ్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి, మండల రైతు సమన్వయ కమిటీ నెంబర్ నిమ్మల సత్తయ్య గౌడ్, వెల్దేవి కోఆప్షన్ నెంబర్ కుంభం రామలింగయ్య, సీనియర్ నాయకులు కుంభం చిన్న వెంకటయ్య, కోటమర్తి సత్తయ్య, మంటిపల్లి సాలయ్య, నిమ్మల ప్రదీప్ ఎమ్మెల్యే మందుల సామెల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థికి తుంగతుర్తి నుంచే అత్యధిక మెజార్టీ అందిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిల్లి సోమయ్య, చిలుకూరి పెద్ద సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మచ్చ లేని నేత ఈటల

### ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు



**హయత్ నగర్, మార్చ్ 20 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బీజేపీ శ్రేణులు. ఈ సందర్భంగా కళ్లెం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ ముద్దుబిడ్డ ఈటల రాజేందర్ కల్మషం లేని వ్యక్తిత్వం మచ్చలేని నాయకత్వమే కాక ఈటల తెలంగాణలో నిఖార్సయిన ప్రజా నాయకుడని కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంటు ఎనికల్లో ప్రతి ఒక్కరు ఓటు వేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా గెలిపంచాలని వారు కోరారు. కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప బీజాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భయంతో కాకుండా... బాధ్యతతో పరీక్షలను రాయండి

### ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్




**కోరుట్ల, మార్చ్ 20 (నిఘా న్యూస్):** పదో తరగతి పరీక్షల కేంద్రాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాడవేణి సునీల్ అన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష కేంద్రాలలో త్రాగు నీరు సదుపాయం కల్పించాలని,పరీక్ష గదిలో పరిశుభ్రత పాటించాలని కోరారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు.విద్యార్థులు పరీక్ష సమయాలు దృష్టిలో పెట్టుకొని ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా నిశ్చింతగా తాము చదివిన సమాధానాలను జవాబు పత్రాలలో వ్రాయలని సూచించారు.అదే విధంగా పరీక్షలు భయంతో కాకుండా బాధ్యతతో వ్రాయాలని అన్నారు.విద్యార్థులకి త్రాగు నీరు,ఏర్పాటు చేయాలనీ పాఠశాల యాజమాన్యంలను కోరారు పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# చల్లా నరసింహా రెడ్డికి సన్మానం



**పహాడిషరీఫ్, మార్చి20 (నిఘా న్యూస్):** తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన డిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డిని తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంపన్న యాదవ్,ఉల్ల వెంకటేష్ యాదవ్,బాకీ సునీల్ కుమార్, రాజేందర్ గౌడ్,రాజ్ కుమార్,రాజు తదితరులు ఆయన నివాసానికి వెళ్లి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ లో చేరిన విక్రమ్ యాదవ్

### కండువా కప్పి ఆహ్వానించిన జిల్లెల చిన్నారెడ్డి



**హైదరాబాద్, మార్చి 20 (నిఘా న్యూస్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎంఐఎం నేత గొంటి విక్రమ్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఎం.శ్రీశైలం యాదవ్, బైకని శ్రీశైలం యాదవ్, గొంటి రాహుల్ యాదవ్, సాల్మాన్ రాజ్, ప్రేమ్, పద్మారావు, ప్రసాద్, జగన్నాథం, వినయ్ ఉన్నారు.

# జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా కోరని బాల్ రాజ్

### నియామక పత్రం అందజేసిన చల్లా నర్సింహారెడ్డి



**రాజేంద్రనగర్, మార్చి 20 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసి రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాలను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఇంటికి చేరవేసి పార్టీ బలోపేతానికి అనునిత్యం కృషి చేస్తున్న కోరని బాల్ రాజ్, సేవలను గుర్తించి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగిందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాక్చర్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్,చల్లా నరసింహారెడ్డి,రాష్ట్ర పాడి పరిశ్రమల అభివృద్ధి సంస్థ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్,రాజేంద్రనగర్ నియోజకవర్గ టిపిసిసి ప్రధాన కార్యదర్శి బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. ఈమేరకు ఆయనకు పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేసి శాలువా పూల దండలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో బుద్వేల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొనసాగిన కోరని బాల్ రాజ్,పార్టీకి ఎనలేని సేవలు అందించారని ఆయన సేవలను గుర్తించి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా నియమించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు సాగుతూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్, శంషాబాద్ మున్సిపల్ 16 వ వార్డు కౌన్సిలర్ సంజయ్ యాదవ్,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్, మైలార్దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనుంజయ్,బుద్వేల్ గ్రామ అధ్యక్షులు కోరని శ్యామ్, జి.సి.ప్రకాష్, కోరని నరేందర్,ఖాలేద్, తాజ్ ఉద్దీన్ ఇస్మాయిల్,కోరని బలరాం తదితరులు పాల్గొన్నారు.

# మనసు మార్చుకున్నాను.. బిఆర్ఎస్ లోనే ఉంటాను

### కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, మార్చ్ 20 (నిఘా న్యూస్):** ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పార్టీ మారేందుకు సన్నాహమై బుధవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో సమావేశమై వారివారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ మంది కార్యకర్తలు పార్టీ మారుతున్నందుకు బాధపడుతున్నారని, బీఆర్ఎస్ పార్టీలో కొనసాగాలని నిర్ణయించుకోవడం జరిగిందని అన్నారు. అందరం కలిసి ఉండవలసిన కష్ట కాలంలో పార్టీని విడిచి వెళ్లడం మంచి పరిణామం కాదని కేటీఆర్ చెప్పడంతో మనసు మార్చుకునట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, ఆరేకపూడి గాంధీ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీలోనే పని చేసేందుకు నిర్ణయించుకున్నానని అన్నారు. ఎప్పటికి కేసీఆర్, కేటీఆర్ లతోనే ఉంటూ, వారి బాటలోనే పయనిస్తామని అన్నారు. ఎప్పటికి ఆల్విన్ కాలనీ గడ్డ బీఆర్ఎస్ పార్టీ అడ్డానే అని అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ లో దాదాపు తొంభై శాతం అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడైనా సరే పూర్తి చేస్తామని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో అధిష్టానం ఎంపీగా ఎవరికి టికెట్ ఇచ్చిన సరే బీఆర్ఎస్ పార్టీ విజయానికి మా ఎమ్మెల్యేతో కలిసి పనిచేసి పార్టీ విజయానికి కృషి చేస్తానని అన్నారు.

# శిశు మందిర్ లో సువర్ణ ప్రాశన సంస్కారం



**కోరుట్ల, మార్చ్ 20 (నిఘా న్యూస్):** కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో పన్నెండు సంవత్సరాల లోపు పిల్లలకు సువర్ణ ప్రాశన సంస్కారం వేయబడింది.ఈ సందర్బంగా పాఠశాల ప్రధానాచార్యులు గట్ల ప్రవీణ్ మాట్లాడుతూ ఈ సువర్ణ ప్రాశన అనేది శిశుమందిర్ కు మాత్రమే ప్రత్యేకమని,బయట దొరికేటివి నాణ్యతగా ఉండవని కావున శిశుమందిర్ నిర్వాహకులే తయారుచేసి పంపిణీ చేస్తారని,దీనిని పిల్లలకు ప్రతి మాసంలో వచ్చే పుష్యమి నక్షత్రం రోజున వేస్తారని ఇలాగే మూడు సంవత్సరాలు కొనసాగిస్తే పిల్లల్లో ఉండే బుద్ధి మాంద్యం తగ్గుదల,ఏకాగ్రత పెరుగుదల,శారీరిక మానసిక ఎదుగుదల, జ్ఞానఅభివృద్ధి,తేజస్సు, రోగనిరోధక శక్తి కూడా వృద్ధి చెందుతుందని, ఈ సువర్ణ ప్రాశనలో సువర్ణ భస్మాన్ని,తేనే,బ్రహ్మి, శంఖపుష్ప, ఆవునెయ్యి, కుంకుమ పువ్వులాంటి ఆయుర్వేద ఔషదాలను వాడుతారని చెప్పారు.ఇంతటి అమూల్యమైన ప్రాశనాన్ని విద్యాభారతి అనేక శిశుమందిరరాల్లో ఈ యజ్ఞం ప్రారంభించిదని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి రమేష్,అధ్యక్షులు రాములు లింగారెడ్డి, సుదర్శన్,ప్రతాప్,రాజు,మాతాజీలు రాధ లావణ్య, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి ఎంపీగా రాగిడిని గెలిపిస్తాం

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం



**కూకట్ పల్లి, మార్చ్ 20 (నిఘా న్యూస్):** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో, కేసీఆర్ నాయకత్వంలో కూకట్పల్లి నియోజకవర్గాన్ని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని, ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న కేటీఆర్ వెంటనే స్పందించి నిధులు విడుదల చేసి అభివృద్ధికి సహకరించారని, దీనికి కృతజ్ఞతగా మనందరం తిరిగి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడిలో పోషణ పక్ష ఉత్సవం



**ఏటూరు నాగారం, మార్చి 20 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రాంనగర్ గ్రామంలోని అంగన్వాడి 1 కేంద్రంలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వసంత పాల్గొని లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాలలో అందుబాటులో దొరికే చిరుధాన్యాలలో అనేక పోషక విలువలు కలిగి ఉంటాయని వాటిని తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని, మహిళలకు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా అనేక పోషక విలువలు కలిగిన చిరు ధాన్యాలతో కనీసం ఒక్క పూటనైనా బోజనము చేసినట్లయితే మహిళలు,గర్భిణులు, బాలింతలు రక్త హీనతను తగ్గించుకోవచ్చని తెలిపారు. మహిళలు రక్తహీనతతో బాధ పడకుండా అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యనికి ఏంతగానో ఉపయోగ పడుతుందని అందువల్ల అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఏ.భారతి, జి.దేవి, ఇ.రాజ్యలక్ష్మి,ఆశా కార్యకర్త కె.హేమలత ఏ.అచ్చమ్మ ఎం.భాగ్యలక్ష్మి, జి.సుజాత మహిళలు పాల్గొన్నారు.

# కుల సంఘాలతో బూర నర్సయ్య సమావేశం



**అడ్డగూడూరు, మార్చి 20 (నిఘా న్యూస్):** అడ్డగూడూర్ మండలంలో ఏర్పాటు చేసిన కుల సంఘాల సంఘాల ఆత్మీయ సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ సమావేశమును ఉద్దేశించి బహుజన కులాల ప్రాతినిధ్యం పార్లమెంట్ లో ఉండాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీసీలంతా ఏకతాటి మీదికి వచ్చి తనను ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో నరేంద్ర మోడీ విజన్ తో ప్రపంచంలో అగ్రదేశాలకు ధీటుగా అభివృద్ధి చెందుతుంది ఈ దేశంలో సబ్బండ వర్గాల శ్రేయస్సు కొరకు ప్రధానమంత్రి మోడీ పని చేస్తున్నారని దానిలో భాగంగా గానే చేతి వృత్తుల వారికి కుల వృత్తుల వారికి చేయూత నిస్తున్నారని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో భువన ఎంపీగా తనను గెలిపిస్తే మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయితే దేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచ స్థాయికి మరింత చేరువతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య, బీజేవైఎం స్టేట్ కమిటీ మెంబర్ రాము యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు ననుబోతు సైదులు,నియోజకవర్గ కన్వీనర్ కాప రవి, కో కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వరరావు వివిధ కుల సంఘాల మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈటలకు బిజెపి నేతల జన్మదిన శుభాకాంక్షలు



**మేడ్చల్, మార్చి 20 (నిఘా న్యూస్):** మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ బిజెపి నాయకులు ఈటెల రాజేందర్ నివాసం కి వెళ్లి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రం రెడ్డి ,అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, కౌన్సిలర్ సెన్సార్ బోర్డ్ మెంబర్ అమరం సరస్వతి, మున్సిపల్ అధ్యక్షుడు ఉషి గారి శ్రీనివాస్, జైత్వాల కృష్ణ ,బండారి వినయ్ విరాట్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటుపల్లి చిత్ర పటానికి ఘన నివాళి



**పామర్రు, మార్చ్ 20 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జాతీయ క్రమశిక్షణా సంఘం ఉపాధ్యక్షులు గుంటుపల్లి నాగేశ్వరరావు మరణం బాధాకరమని పామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో నాయీ బ్రాహ్మణ సంఘం నాయకుల ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి, చివరిక్షణం వరకు కూడా పార్టీ కోసం తపించిన వ్యక్తి అస్తమయం పార్టీకి తీరనిలోటు. క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన నాయకుడు దూరం కావడం జీర్ణించుకోలేకపోతున్నాను. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి ఆత్మస్థైర్యాన్ని ప్రసాదించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు కుమార్ రాజా తెలిపారు.

# ఎర్రగుంటలో వైద్య శిబిరం



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 20 (నిఘా న్యూస్):** ఎర్రగుంట వైద్య అధికారి డా.ప్రియాంక ఆధ్వర్యంలో బుధవారం ఆర్ బి సి కే డా. స్రవంతి కనక గిరి అటవీ ప్రాంతం, మద్దుకుర్ సెక్షన్ బీట్లో గల, రాజి పల్లి నగర్ గ్రామంలో, వైద్య శిబిరం నిర్వహించారు. చిరు వ్యాధులతో బాధపడుతున్న వారికి చికిత్స చేశారు. రక్త పుతలు సేకరించి మందులు పంపిణీ చేయడం జరిగింది. తదనంతరం చిన్న పిల్లలకు టీకాలు వేసి తద్వారా నివారించే వ్యాధులపై అవగాహన కల్పించారు. జ్వరం వస్తే వేసుకునే టాబ్లెట్స్ పై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి వెళ్లి జ్వరం ఉన్న వారిని గుర్తించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది డి పి ఎమ్ ఓ వెంకటేశ్వరరావు, ఫీ హెచ్ ఎన్ ఓ ఇస్థిరా రాణి, హెచ్ ఇ ఓ కృష్ణయ్య, ఎం పీ యు ఏ (మహిళ) జ్యోతి, ఆషా వర్కర్ నజ్మమ అంగన్వాడీ సిబ్బంది సుజాత, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు పోలీసుల కౌన్సిలింగ్



**నారాయణపేట, మార్చి 20 (నిఘా న్యూస్):** మక్తల్ టౌన్లో ఆటోలు, జీప్ లు నడిపే డ్రైవర్లను బుధవారం మక్తల్ పోలీస్ స్టేషన్ పిలిపించి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రైవర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ సూచించారు. ఈ సందర్భంగా సిఐ చంద్ర శేఖర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను, జీప్ లను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమ వెనక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని వాహనాలు సురక్షితంగా నడుపు కోవాలన్నారు. లైసెన్సులు తప్పకుండా తీసుకోవాలన్నారు. తాగి వాహనాలు నడపవద్దని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఆటోలను నడపాలని, ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడేలా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అవగాహన కల్పిస్తున్నామని సిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, ఆటో, జీప్ డ్రైవర్లు పోలీసు సిబ్బంది, యూనియన్ నేతలు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**పాలకుర్తి, మార్చి 20 (నిఘా న్యూస్):** రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని పోలీసు వారు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని అందులో భాగంగానే బుధవారం మండల కేంద్రంలో సిఆర్పిఎఫ్ ఫోర్స్ సర్కిల్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఎన్నికలలో పాల్గొనాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలు సహకరించాలని పాలకుర్తి పోలీస్ వారి తరపున కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మహేందర్ రెడ్డి, పాలకుర్తి కొడకండ్ల,ఎస్సైలు సాయి ప్రసన్నకుమార్,శ్రవణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ చైర్మన్ కు అభినందనలు



**శేరిలింగంపల్లి, మార్చ్ 20 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బిసి కార్పోరేషన్ చైర్మెన్ గా ఇటీవల ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు టీపీసీసీ జెనరల్ సెక్రెటరీ సీనియర్ నేత జేరేపేటి జైపాలను హెూప్ ఫౌండేషన్ చైర్మెన్, హాకీ తెలంగాణ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ కలిసి అభినందనలు తెలిపారు. జైపాల్ లాంటి సీనియర్ నాయకులకు ప్రభుత్వంలో భాధ్యతలు కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిసిల సంక్షేమంతో పాటు, అభివృద్ధి కోసం కృషి చేయాలని జైపాల్ తో కొండ విజయ్ కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ సాయం



**ఏటూరు నాగారం, మార్చి 20 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన దుర్గం సమ్మక్క ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఆ నిరుపేద కుటుంబాన్ని ఓదార్చిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిటమట రఘు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు బుధవారం రోజున 50 కేజీల రైస్, 2500 రూపాయల నగదు అందజేసి ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల సహాయ కార్యదర్శి ఉమ్మనేని రమేశ్, మాజీ వార్డు సభ్యులు కె. రంజిత్, మేడారం ట్రస్టు బోర్డ్ సభ్యులు చామర్తి కిషోర్, శివాలయం ఉత్సవ కమిటీ డైరెక్టర్ దుర్గం కొమురయ్య, గోగు కొమురయ్య, నాగరాజు, జాడి సమ్మయ్య, కొండగోర్ల రాంబాబు, శ్రీను, రతన్, జిమిడ కళ్యాణ్, కొండాయి రమేశ్, బంగారి బాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండ వాగు నుండి అక్రమ ఇసుక రవాణా

### కేసు నమోదు చేసిన సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్



**అన్నపురెడ్డిపల్లి, మార్చ్ 20 (నిఘా న్యూస్):** భద్రాద్రి జిల్లా అన్నపురెడ్డి పల్లి మండల పరిధిలోని బూరుగూడెం గ్రామం నందు పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ డ్యూటీ నిర్వహిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు ట్రాక్టర్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్టుగా సమాచారం రాగా డ్రైవర్ ను అదుపులోనికి తీసుకుని విచారించగా తన పేరు దొడ్డపనేని శేషగిరిరావు అయ్యన్నపాలెం గ్రామం చంద్రుగొండ మండలం అని ట్రాక్టర్లో గల ఇసుకను సీతాయి గూడెం గ్రామం, చంద్రుగొండ మండలం నందు గల వాగులో నుంచి రవాణా చేస్తున్నట్టు తెలిసిందని, పోలీస్ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని అన్నపురెడ్డిపల్లి ఎస్ఐ చంద్రశేఖర్ వివరించారు. మండల పరిధిలో ఎటువంటి ఇసుక రవాణా జరిగిన పేకాట కోడిపందాలు ఆడిన ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన ఉపేక్షించేది లేదని ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

## పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావం

### అధ్యక్షులుగా పాస్టర్ డానీ బాబు నియామకం



**బాలాపూర్, మార్చ్ 20 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని క్రైస్తవ సంఘాల ఐక్యత, సంక్షేమం కోసం బుదవారం డా. ఎడ్గర్ సాతులూరి ముఖ్య అతిథిగా పాల్గొన్న సమావేశంలో నూతన పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా పాస్టర్ డానీ బాబు, ఉపాధ్యక్షులుగా పాస్టర్ వరప్రసాద్, పాస్టర్ ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ ఇసాక్, సెక్రటరీ గా పాస్టర్ జయపాల్, ట్రెసరర్ గా బ్రదర్ జాన్, ఎక్స్యూటివ్ సభ్యులుగా పాస్టర్ ప్రమోద్, పాస్టర్ జయపల్, న్యాయ సలహాదారులుగా యాదల కిషోర్ బాబు, వై గురవయ్య, సలహాదారులుగా డా ఎడ్గార్ సాతులూరి, జోసెఫ్ ఇమ్మానుయేల్ లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ మైనారిటీస్ అభివృద్ధి కోసం కృషిచేస్తామని తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి



**మంగపేట, మార్చి 20 (నిఘా న్యూస్):** బుధవారం మండల కేంద్రంలోని జబ్బోనిగూడెం సమీపంలో మొరం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ పల్టీ కొట్టి యాకూబ్ అనే డ్రైవర్ (35) అక్కడికక్కడే మరణించాడు. స్థానికులు అందించిన వివరాల ప్రకారం గౌరారం వాగు ప్రాంతంలో ఏర్పాటు చేసిన పట్టా రైతుల ఇసుక క్వారీకి రోడ్డు వేసేందుకు గాను నెమళ్ళ గుట్ట నుండి మొరం తరలిస్తుండగా అదుపుతప్పి పక్కనే ఉన్న కాల్వలో బోల్తా పడడంతో డ్రైవర్ మరణించి నట్లుగా తెలిపారు. కాగా మృతునికి భార్య రేష్మ, ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయిఉన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చెక్ పోస్ట్‌ల వద్ద వాహనాల తనిఖీ

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, మర్చి 20 (నిఘా న్యూస్):** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ నారాయణపేట మండలంలోని జలాల్పూర్, ఏక్లాస్పూర్ చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి అక్కడ విధుల్లో ఉన్న పోలీసులతో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. చెక్పోస్ట్ వద్ద వచ్చిపోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, బస్సులను, ద్విచక్ర వాహనాలను సైతం తనిఖీ చేయాలని సూచించారు. అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబంది డ్యూటీ రోస్టర్ రిజిస్టర్ ను, వాహనాల తనిఖీల నెంబర్లను రికార్డు చేసే రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఎన్నికల విధులను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని, జిల్లాలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు శాంతి యుతంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాహనాల తనిఖీలు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాత్రి సమయంలో రేడియం జాకెట్స్ ఉపయోగించాలని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం విలువైన వస్తువులు తరలిస్తుంటే పట్టుకోవాలని సూచించారు. 50వేల రూపాయల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకెళ్తుంటే తగిన ధ్రువపత్రాలు లేకపోతే అమౌంట్ సీజ్ చేసి గ్రివియస్ కమిటీకి అప్పగించాలని సూచించారు. 10 లక్షల కంటే ఎక్కువ అమౌంట్ సీజ్ చేస్తే ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కు సబ్మిట్ చేయాలని ఎస్పీ తెలిపారు. చెక్పోస్ట్ దగ్గర విధుల్లో ఉండే పోలీసులకు కావలిసిన అవసరాలను ఏర్పాటు చేయాలని, వేసవి తాపానికి కూలర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎండలు ఎక్కువగా ఉన్నందున విధులు నిర్వర్తించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంచినీళ్ళని ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఎస్పీ తో పాటు ఎస్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

# చిలుకా నగర్ లో ఈటల జన్మదిన వేడుకలు




**చిలుకా నగర్, మార్చి 20 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో చిలుకానగర్ చౌరస్తాలో బిజెపి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో బిజెపి సీనియర్ నాయకులు గొంగులూరి శ్రీనివాస్ శర్మ, గోనె అంజయ్య, భరత్ రెడ్డి పాల్గొన్ని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం భోజనాలు ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ పోరుబిడ్డ తెలంగాణ ఉద్యమసారథి పేదబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసి ఉద్యమ నాయకుడు ఈటల రాజేందర్ తెలంగాణ సాధన తర్వాత రాష్ట్ర మంత్రిగా ప్రజలకు ఎంతోసేవ చేశారని కరోనా కష్టకాలంలో కూడా తన సేవలు అందించారని ఇప్పుడు మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నారని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వంలో మన మల్కాజిగిరి నుంచి ఒక సైనికుడిని పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకను పంపిద్దాం అని ఈటెలను భారీ మెజార్టీతో గెలిపించాలని గోనె శ్రీకాంత్ అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు యువ మోర్చ అధ్యక్షులు డప్పు దత్తసాయి, ఓబిసి మోర్చా అధ్యక్షులు గొట్టి ముక్కల ప్రదీప్ కుమార్, ఎస్టీ మోర్చ అధ్యక్షులు సుమన్ నాయక్, ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు కొట్టం ఉపేందర్ రెడ్డి, అశ్విన్ కుమార్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ప్రభావతి, నక్కబోయిన కేశవులు, ఆరగంటి రాజేష్, అజయ్ గుప్తా, సంపతి సుదర్శన్ రెడ్డి, పోలోజు శ్రీనివాస్ చారి, అభినయ్, నిఖిల్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రమ శిక్షణకు మారు పేరు శోభన్ బాబు

### 16వ వర్ధంతి సభలో విశాఖ మేయర్ హరి వెంకట కుమారి




**విశాఖపట్నం, మార్చ్ 20 (నిఘా న్యూస్):** ప్రముఖ సినీ హీరో దివంగత శోభన్ బాబు 16 వ వర్ధంతి కార్యక్రమం సిటీ వైడ్ శోభన్ బాబు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో జరిగింది. డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ ఎదురుగా శోభన్ బాబు విగ్రహం వద్ద మహా అన్న దానం కార్యక్రమం జరిగింది. మేయర్ హరి వెంకట కుమారి సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు, సిటీ వైడ్ శోభన్ బాబు ఫ్యాన్స్ గౌరవ సలహాదారు గంట్ల శ్రీనుబాబు ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు అన్నదాన కార్య క్రమం ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ శోభన్ బాబు ఫ్యామిలీ చిత్రాల నటుడు అన్ని రకాల పాత్రలు పోషించారని గుర్తు చేశారు. ఆయన క్రమశిక్షణకు మారు పేరు సినిమాల ద్వారా వచ్చిన డబ్బులు రియల్ ఎస్టేట్ లో పెట్టు బడులు పెట్టాలి అన్న శోభన్ బాబు సూచన తో నటులు చంద్ర మోహన్, మురళిమోహన్, జయసుధ వంటి వారు ఆర్థికంగా స్థిర పడ్డారని గుర్తు చేశారు. శ్రీనుబాబు మాట్లాడుతూ ఆంధ్రుల అందాల నటుడు శోభన్ బాబుకి దేశ విదేశాల్లో అభిమానులు వున్నారు. గత డిసెంబర్ లో జరిగిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి అభిమానులు తరలి వచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిటీ వైడ్ శోభన్ బాబు ఫ్యాన్స్ గౌరవాధ్యక్షుడు ముప్పల పోలారావు, అధ్యక్షుడు కోడూరి కనకరాజు కార్యదర్శి నాగరాజు, కార్య నిర్వా హక కార్యదర్శి కే. శోభన్ బాబు, సంఘం సీనియర్ సభ్యుడు దశ పల్లా ప్రసాద్ అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# విపత్తుల నిర్వహణ సంస్థ సలహా దారునిగా గురుదత్త

### ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ప్రసాద్



**కోరుకొండ, మార్చి 20 (నిఘా న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత మేడ గురుదత్త ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. బుధ వారం కోరుకొండలో విలేకరుల సమావేశంలో గురుదత్త ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రభుత్వ సలహాదారునిగా నియమించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ నియామకంలో ప్రముఖ పాత్ర పోషించి నివేదిక ఇచ్చిన రాజానగరం నియోజవర్గ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు గురుదత్త ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ పదవి ద్వారా ప్రజలకు అనేక కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకా లు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఎమ్మెల్యే రాజాను అభినందించారు. జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా రాజాను గెలిపించాలని, ముఖ్యమంత్రిగా మరల జగన్ మోహన్ రెడ్డి రావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా రైతు విభాగం కార్యదర్శి మండపాక శ్రీనివాసరావు, మోహన్ పండు మురళీకృష్ణ పెద్దకాపు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇంటి చెత్తను ఆటోల్లోనే వేయండి



### బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన వారికి జరిమానాలు

### నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

**కీసర, మార్చి 20 (నిఘా న్యూస్):** నాగారం పురపాలక సంఘంలోని పెద్ద కప్పు నాలా వద్ద చెత్త వేస్తున్న ప్రదేశంను పరిశీలించిన అనంతరం మున్సిపల్ చైర్మన్ క్లీనింగ్ చేయించి చెట్లను నాటించడం జరిగింది. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని షాప్స్ నందు 120 మై క్రాన్స్ కంటే తక్కువగా ప్లాస్టిక్ ఉపయోగిస్తున్న షాపులకు పెనాల్టీ విధించడం జరిగిందన్నారు. అనంతరం చైర్మన్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ ఇంటింటికి వచ్చే డోర్ టు డోర్ ఆటో వాళ్లకి చెత్తను విధిగా ఇవ్వాలి. లేనిపక్షంలో ఇష్టానుసారంగా ఇంటి చెత్తను బహిరంగ ప్రదేశాలలో చెత్త వేసిన వారికి పెనాల్టీ విధించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ డోర్ టు డోర్ ఆటో వాళ్లకి చెత్తను ఇవ్వడం వల్ల మన మున్సిపాలిటీలో ఉన్నటువంటి కాలనీలకు క్లీనింగ్ తొందరగా అయ్యే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. బుధవారం సేకరించిన మొత్తం ప్లాస్టిక్ కవర్లు ఉపయోగిస్తున్నటువంటి షాపు యజమానులకు రూ. 25,500 రూపాయలు ప్లాస్టిక్ పెనాల్టీ విధించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హరిహర దేవస్థానంలో భూమి పూజ

### ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**కాప్రా, మార్చి 20 (నిఘా న్యూస్):** తిరుమల శివపురి కాలనీ శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానంలో భుమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భుమిపూజ కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరి నవీన్ గౌడ్ ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్ శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానం కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రావు సుమన్ యాగంటి రాంగోపాల్ రెడ్డి, రాజ బురడి గణేష్ గిరి, రేవంత్ రాగం, బిట్ల రమేష్ సుజిత్ బిల్లం ,సురేష్ భలేరావు వెంకటి రవి కుమార్, బాల భాస్కర్ రావు, యోగానంద్, నాగేంద్రనాథ్ తదితరులు పాల్గోన్నారు.

## వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

### వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ కాచం



**చైతన్యపురి, మార్చ్ 20 (నిఘా న్యూస్):** వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం అని వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్తా అన్నారు. మంగళవారం చైతన్యపురిలోని వైశ్య వికాస వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైశ్యులలో కూడా ఇంకా పేదరికంలో బతుకులు వెళ్ళదీస్తున్నారని అన్నారు. ఈ కార్పొరేషన్ ద్వారా వారినీ ఆదుకునేందుకు కృషి చేయాలని కోరారు. వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో ఈనెల 26 మంగళవారం కర్మన్ ఘాట్ లో తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా నియామకమైన కల్వ సుజాత గుప్తాకు పౌర సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాన్సాని సుధీర్ సాయి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య వికాస వేదిక సభ్యులు కాచం సాయి, ఎం. సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నిత్యావసరాలు



**కారేపల్లి, మార్చ్ 20 (నిఘా న్యూస్):** పోలంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తేజావత్ రవికుమార్(35) వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్లో మృతి చెందారు. రవికుమార్ కుటుంబ ఆర్థిక స్థితిగతులను తెలుసుకుని బుధవారం తొడితలగూడెం ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్, బోడ అశోక్ లు 50 కేజీల బియ్యం వితరణ గా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ధారవత్ బద్యా నాయక్, మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు నాయక్, సొసైటీ డైరెక్టర్ రోశయ్య. నాయకులు రాందాస్, మోహన్ సింగ్, అజ్మీర సంపత్ నాయక్, వినాయక్, యువజన నాయకులు బాణోత్ కోటి, గుగులోత్ హారు, భూక్య రాంకిషోర్ నాయక్, మినా, వీరన్న, లాల్ సింగ్, దళ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో అసాంఘిక కార్యక్రమాలు

### ఏసీపీకి ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి



**రామంతపూర్, మార్చి 20 (నిఘా న్యూస్):** రామంతపూర్ లోని బాగయత్ చిన్న చెరువు ప్రాంతం బగాయత్ డీమార్ట్ ప్రాంతం లలో జరుగుతున్న అసాంఘిక, సంఘ విద్రోహ కార్యక్రమాలు గంజాయి సేవించడం, మందు తాగడం, యువత వారి భవిష్యత్తును పాడు చేసుకోవడం, కన్నవారికి బాధ పెట్టడం, అక్కడ వాకింగ్ వచ్చే వారిని బెదిరించడం, చిన్న వయసులోనే పలు రోగాల బారిన పడి చనిపోవడం, వీటిని అరికట్టాలని బుధవారం రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి మల్కాజ్ గిరి ఏసిపి చక్రపాణికి వినతి పత్రం ఇచ్చారు. ఎసిపి చక్రపాణి స్పందిస్తూ జరుగుతున్న కార్యక్రమాలన్నీ వెంటనే పోలీస్ పెట్రోలింగ్ పెంచి వాటిని అరికడదామని, దానిపై ఒక అవగాహన సదస్సు పెట్టి పిల్లలను మార్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు, సంకూరి కుమారస్వామి,ఏలే నరేందర్, సంగి స్వామి యాదవ్, కంద కట్ల దయానంద రెడ్డి, తాటి కంటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్‌లోని శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. మహా సామ్రాజ్య పట్టాభిషేకం మహోత్సవాన్ని పురస్కరించుకొని సీతా రామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ కార్పొరేటర్ హాజరై పూజలు నిర్వహించారు.

*–ఉప్పల్, మార్చి 20 (నిఘా న్యూస్):*



శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయముకు భారతీయ హెూమ్ నీడ్స్ యజమానులు తమ్మడ బోయిన లావణ్య రవీందర్ యాదవ్ దంపతులు ఫర్నిచర్ ను బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

-ధర్మపురి, మార్చి 20 (నిఘా న్యూస్):

## ఈటలకు జన్మదిన శుభాకాంక్షలు



**కీసర, మార్చి 20 (నిఘా న్యూస్):** బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యులు, మాజీమంత్రి, బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఈటెల రాజేందర్ జన్మదినం సందర్భంగా బుధవారం వారి నివాసంలో బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యులు, మేడ్చల్ బీజేపీ ఎమ్మెల్యే కంటెస్టెడ్, ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తో నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్ మహేష్ యాదవ్, రవి శ్రీనివాస్ రెడ్డి కలిసి, ఈటల రాజేందర్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పిల్లల ఆరోగ్యంపై అవగాహన



**పాడేరు, మార్చి 20 (నిఘా న్యూస్):** అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం,నడింపాలెం మాకవరం, బలబద్రం గ్రామాల అంగన్వాడీ కేంద్రాలలో సిడిపిఓ కుమారి బుధవారం సందర్శించారు. పౌష్టికాహారం పక్వాడా కార్యక్రమంలో పోషణ వేడుకలు నిర్వహించారు. వెయ్యి రోజుల లోపు పిల్లలో పోషణ ఆరోగ్య విషయాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కొండమ్మ సుజాత సచివాలయ సిబ్బంది ఏఎన్ఎంలు బాలింతలు గర్భిణీ మహిళలు పాల్గొన్నారు.

## నరసింహస్వామిని దర్శించుకున్న స్వతంత్ర అభ్యర్థి



**కోరుకొండ, మార్చి 20 (నిఘా న్యూస్):** కోరిన కోర్కెలు తీర్చే స్వయంభు కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని రాజానగరం నియోజవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న పలివేల వీరబాబు బుధవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీ అని, ఈ సంవత్సరం ఎన్నికలలో పోటీ చేయడంతో ఒక ప్రత్యేకత ఉందని, నేను ఈ ఎన్నికలలో విజయం సాధించాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని మంచి పరిపాలన సాగించాలని స్వామిని మొక్కుకున్నట్లు వీరబాబు తెలిపారు.

## నంది మేడారంలో క్రికెట్ పోటీలు ప్రారంభం



**ధర్మపురి, మార్చి 20 (నిఘా న్యూస్):** ధర్మారం మండలం నందిమేడారం గ్రామంలోని నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్యే క్రికెట్ టోర్న మెంట్ ను బుధవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరు జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నీలో పాల్గొనే ప్రతి ఒక్క క్రీడాకారుడికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని, క్రీడాకారులను ప్రోత్సహించే విషయంలో ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని,క్రికెట్ నిర్వహణలో ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొడారి అంజయ్య,మండల కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి ఉపాధ్యక్షులు కాంపెల్లి రాజేశం పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సేవకులకు సన్మానం




**తిరుపతి, మార్చి 20 (నిఘా న్యూస్):** తిరుపతి కోర్టులో అడ్వకేట్ గా పనిచేస్తున్నఎన్ రేవతి బి ఏ ఎల్ ఎల్ బి.ఏవి మహాలక్ష్మి బిఎ ఈ ఇద్దరు మహిళల సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం వారిని ఘనంగా సన్మానించారని ఒ ప్రకటనలో తెలిపారు. తిరుపతి కోర్టులో లీగల్ సర్వీస్ లో ఫ్రీగా భార్యాభర్తలు కలపడం అనేక కేసుల్లో టెన్ ఇయర్స్ పై ఉండిన వాటిని విడిపోయిన వాళ్లను జంటలను అనేకమందిని కలపడం జరిగిందని, అదేవిధంగా వెనకబడిన బలహీనవర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల వాళ్లకు ఫ్రీగా అన్నదానం చేయడం అలాగే బడి పిల్లలకు బుక్స్ పెన్స్ ఫ్రీగా అందించడం ఇలాంటి అనేక కార్యక్రమాలను చేసినందుకు తెలంగాణ ప్రభుత్వం వారిని గుర్తించిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# కుత్బుల్లాపూర్ లో.. మెడికల్ కాలేజీ ఏర్పాట్లపై సమీక్ష

### వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి

**శామీర్ పేట, మార్చి20 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ లో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాల గురించి వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. బుధవారం రోజున కలెక్టరేట్ విసి మీటింగ్ హాల్లో కుత్బుల్లాపూర్ లో మెడికల్ కాలేజీ స్థాపనకు సంబంధించిన ఏర్పాట్లపై మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్ తో సమావేశం నిర్వహించారు. మెడికల్ కాలేజీకి సంబంధించిన ప్రతిపాదనలు, అవసరమైన మౌలిక సదుపాయాల గురించి సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది. వైద్య కళాశాల, ఆరోగ్య సంరక్షణ, ఖచ్చితమైన ప్రణాళికలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం అల్వాల్ లో నిర్మాణంలో ఉన్న టీమ్స్ హాస్పిటల్ ను ఆరోగ్య శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్తో కలసి పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న భవనాన్ని కలియ తిరిగి నిర్మాణ పనులను తనిఖీ చేసారు. హాస్పటల్ నిర్మాణ పనుల పురోగతి పై ఆరా తీస్తూ, నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయని, ఇంకా ఎన్ని పనులు



పెండింగ్లో ఉన్నాయని, ఎప్పటి వరకు పనులు పూర్తైతాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనుల వివరాలను సంబంధిత అధికారులు తెలియజేసారు. పెండింగ్ లో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను సెక్రటరీ ఆదేశించారు. ఈ పర్యటనలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారి డాక్టర్ వాణి, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన బిజెపి నేతలు

**పాలకుర్తి, మార్చి 20 (నిఘా న్యూస్):** పాలకుర్తిలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని బిజెపి నేతలు బుధవారం సందర్శించారు. పాలకుర్తి మండల బిజెపి అధ్యక్షులు దుంపల సంపత్ కుమార్, హాస్పిటల్లో డాక్టర్లను కలిసి ప్రజలకు అందే వైద్య సదుపాయం గురించి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్యం కోసం పాలకుర్తి ఇతర గ్రామాలతో పాటు పక్క మండలాలకు సంబంధించినటువంటి రోగులు ఇక్కడికి వచ్చి ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం జరుగుతుంది.పాలకుర్తి ప్రసూతి ఆరోగ్య కేంద్రంగా పేద మధ్య తరగతి గర్భిణీ స్త్రీలకు సేవలు అందిస్తున్న క్రమంలో హాస్పిటల్ లో సిటీ స్కానింగ్ సెంటర్ లేక గర్భిణీ స్త్రీలు ఇతర ప్రాంతాలకు వెళ్లి స్కానింగ్ తీసుకోవడం జరుగుతుంది అన్నారు, ఆపరేషన్ సమయంలో దూర ప్రాంతాలకు వెళ్లడం సమయం ఆలస్యం అవ్వడం వల్ల మధ్యలోనే చనిపోతున్న సందర్భాలు కూడా నెలకొన్నవి కావున స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తూ పూర్తి స్థాయి డాక్టర్లతో పాటు సిబ్బందిని



నియమించి మెరుగైన సేవలు ప్రజలకు అదుబాటులోకి తీసుకు రావాలని కొరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కమ్మగాని నాగేష్ పాల్గొన్నారు.

# టూ వీలర్స్ మెకానిక్ లకు ఆరోగ్య శిబిరం



### డాక్టర్లను సన్మానించిన అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు

**తిరుపతి, మార్చి 20 (నిఘా న్యూస్):** టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ నెలవారీ సమావేశం సందర్భంగా సన్ ప్రైమ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి మెకానికులకు ఆరోగ్యపరమైన సేవలు అందించారు. తిరుపతి జిల్లా టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఆవుల ముని రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గాంధీభవన్ లో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా సన్ ప్రైమ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ గణేష్ డాక్టర్ల బృందం సిబ్బంది టు వీలర్స్ మెకానిక్స్ ఉచిత షుగర్ బిపి థైరాయిడ్ గుండె పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ముని రెడ్డి మాట్లాడుతూ నెలవారి సమావేశంలో టూ వీలర్స్ మెకానిక్స్ ఆరోగ్య భద్రతపై దృష్టి పెట్టడంతో పాటు వారిని సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ముందుకు పంపించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే టూ వీలర్స్ మెకానిక్స్ ను వారి కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకునేందుకు సంఘం ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల ముని రెడ్డి తో పాటు ఉపాధ్యక్షులు ప్రభు సెక్రటరీ జలంధర్ జాయింట్ సెక్రెటరీ గురునాథ చారి. కమిటీ ఇన్ చార్జీ సోమశేఖర్ కమిటీ మెంబర్లు కేశవ పాపయ్య నాగరాజు రాము బాలకృష్ణ సన్ ప్రైమ్ ఆస్పత్రి యాజమాన్యం సిబ్బంది టు వీలర్స్ మెకానిక్స్ వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఏర్పాట్లు

**రాజేంద్రనగర్, మార్చ్ 20 (నిఘా న్యూస్):** రానున్న పార్లమెంటు ఎన్నికలను సజావుగా నిర్వహించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు రాజేంద్రనగర్ డివిజన్ ఏఆర్వో,ఆర్డీవో కె.వెంకట్రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.రాజేంద్రనగర్ డివిజన్లో 2024 హెచ్పోపీ ఎన్నికలకు సంబంధించి 535 పోలింగ్ స్టేషన్ లకు జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వుల ప్రకారం 49 మంది సెక్షన్ ఆఫీసర్లను నియమించడం



జరిగిందన్నారు. ఎన్నికలకు సంబంధించిన వారిగా కేటాయించిన రూటులను అందించామన్నారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి అట్టి వివరాలను సమర్పించాలనీ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.అదే విధంగా మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి కూడా వివరించామన్నారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఎన్నికల కమీషన్ ఇచ్చిన షెడ్యూల్ ప్రకాంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# బ్యాక్టీరియాతో స్కార్లెట్ జ్వరం

### చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ దివ్య గౌడ్

**తాండూరు, మార్చి 20 (నిఘా న్యూస్):** బ్యాక్టీరియా ద్వారా చిన్నారులలో స్కార్లెట్ జ్వరం సంక్రమిస్తుంది. కావున చిన్న పిల్లల తల్లులు చిన్నారుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ దివ్య గౌడ్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాక్టీరియా ద్వారా స్కార్లెట్ జ్వరం వ్యాపిస్తుందని, ఇది అంటు వ్యాధి అని పేర్కొన్నారు. బ్యాక్టీరియా సోకిన ఐదు రోజుల అనంతరం లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. గొంతు నొప్పి, అధిక జ్వరం, వాంతులు, శరీరమంతా ఎర్రటి దద్దుర్లు, కనిపిస్తాయని వెల్లడించారు. ఆకలి కలగకపోవడం, గదవ కింది భాగంలో వాపులు, టాన్సిల్స్ రావడం, టాన్సిల్స్ పైన తెల్లటి పూత, నాలుక మొత్తం ఎర్రబడడం, కీళ్ల నొప్పులు, నిమోనియా, గొంతు నొప్పితో ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని లక్షణాలు తెలిపారు. ఇది ఒకరి నుండి మరొకరికి తుమ్మినప్పుడు తుంపర్ల ద్వారా స్కార్లెట్ జ్వరం వ్యాపిస్తుందని వివరించారు.ఐదు సంవత్సరాల నుండి, 15 సంవత్సరాల చిన్నారులలో స్కార్లెట్ జ్వరం వ్యాపిస్తుందని వివరించారు. చికిత్స.. గొంతుకు స్వాబ్ పరీక్ష ద్వారా స్కార్లెట్ జ్వరం నిర్ధారణ చేయడం జరుగుతుందని తెలిపారు.



స్కార్లెట్ జ్వరం నిర్ధారణ అయితే యాంటీ బయోటిక్స్ ఔషధాలతో స్కార్లెట్ జ్వరాన్ని పూర్తిగా తగ్గించడం జరుగుతుందని పేర్కొన్నారు. స్కార్లెట్ జ్వరం ఐదు రోజులలో నయమవుతుందని భరోసా కల్పించారు. స్కార్లెట్ జ్వరాన్ని చిన్నపిల్లల వైద్య నిపుణులను సంప్రదించకుండా నిర్లక్ష్యం వహిస్తే మాత్రం స్కార్లెట్ జ్వర తీవ్రత అధికమై నిమోనియా వ్యాధి అధికమవుతుందని వివరించారు. అదేవిధంగా రోమా టిక్ జ్వరం సంక్రమిస్తుందని పేర్కొన్నారు. అధిక రోజులు చిన్నారులకు వైద్య సేవలు అందించవలసి ఉంటుందని వివరించారు. కావున స్కార్లెట్ జ్వర లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో చిన్నారుల వైద్య నిపుణులను సంప్రదించడం ఉత్తమం అన్నారు. ఆరోగ్య నియమావళిలో భాగంగా చిన్నారులకు స్కార్లెట్ జ్వరం సంక్రమిస్తే, కుటుంబంలోని ఇతర చిన్నారులకు జ్వరం వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, ఇంటి పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకోవడం అలవర్చుకోవాలని వెల్లడించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని దివ్య గౌడ్ చిన్న పిల్లల ఆసుపత్రిలో చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ దివ్య గౌడ్ చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.

## ఉప్పల్ లో పరమేశ్వర్ రెడ్డి ప్రజా దర్బార్

### సమస్యల పరిష్కారమే లక్ష్యం



**ఉప్పల్, మార్చి 20 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ ను నిర్వహిస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా దర్బార్ కు విశేష విశేష స్పందన లభిస్తుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు ప్రజా దర్బార్ కు విచ్చేసి తమ సమస్యలు చెప్పుకుంటున్నట్టుగా తెలిపారు. ఉప్పల్లోని పరమేశ్వర్ రెడ్డి నివాసంలో బుధవారం జరిగిన ప్రజా దర్బార్ కు కాప్రా, ఏఎస్ రావు నగర్, చర్లపల్లి, నాచారం, మల్లాపూర్, హౌసింగ్ బోర్డ్, హబ్సిగూడ, రామంతపూర్, చిలుకానగర్, ఉప్పల్ డివిజన్ల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాలనీలలో నెలకొన్న సమస్యలతో పాటు ఇతర అన్ని రకాల సమస్యలను ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకుంటున్నారు.

## నూతన వెహికిల్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే సామెల్



**మోత్కూరు, మార్చి 20 (నిఘా న్యూస్):** హీరో శ్రీ లక్ష్మీ మోటార్స్ మోత్కూర్ బుధవారం ఎస్ఎం ఫంక్షన్ హాలు లో మెగా సర్వీస్ ఎక్స్చేంజ్, కార్నివాల్ ను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ చేతుల మీదుగా ప్రారంభించారు. కొత్తగా వచ్చిన ఎక్స్ట్రీమ్ 125 ఆర్, కారిజ్మా ఎక్స్ఎంఆర్ వెహికల్స్ ను ఎమ్మెల్యే సామెల్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ మోటార్స్ యజమానులు మెట్టు మంగేష్,గణేషు మాట్లాడుతూ నూతనంగా ఆవిష్కరించబడిన ఈ వెహికిలు అధునాతన ఫీచర్స్ కలిగి ఉంటాయన్నారు. ఏబిఎస్ బ్రేకింగ్,ఫుల్ డిజిటల్ మీటర్, మోనో సస్పెన్షన్ కలిగి ఉంటుందన్నారు. పట్టణ ప్రజలకు కేవలం రూ. 99 లకే జనరల్ సర్వీస్ చేస్తున్నామనిఈఆఫర్శుక్రవారంవరకే నిర్వహించబడుతుందని అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.గుర్రం లక్ష్మీ నర్సింహా రెడ్డి అవిశెట్టి అవిలమల్లు, గుండగోని రామచంద్ర గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లపల్లి వెంకటయ్య, పన్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈటలకు బిజెపి నేతల శుభాకాంక్షలు



**హబ్సిగూడ, మార్చి 20 (నిఘా న్యూస్):** తెలంగాణ ఉద్యమ కెరటం, మాజీ మంత్రి భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి జనహృదయనేత ఈటెల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా శామీర్ పేట్ లోని వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి హబ్సిగూడ బిజెపి శ్రేణులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంటులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ ఓబీసీ రాష్ట్ర నాయకులు బొమ్మ గోని రఘుపతి గౌడ్ హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి కుంభం శ్రీనివాస్ కట్ట భాస్కర్ ,ఆలే నరేందర్, తాటికంటి కిరణ్, తదితరులు పాల్గొన్నారు,

## మల్ రెడ్డి రాంరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



**అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 20 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన మల్ రెడ్డి రామ్ రెడ్డిని బుధవారం అబ్దుల్లాపూర్ మెట్టు మండల జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, బండరావిరాల మాజీ సర్పంచ్ కవాడి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం లింగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లష్కర్ గూడా గ్రామ మాజీ ఉపసర్పంచ్ అల్లే యాదయ్య యాదవ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మునుకుంట్ల శ్రీధర్ గౌడ్, గ్రామ మాజీ వార్డు సభ్యులు పార్వతమ్మ, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, శేఖర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలయ్య, గుండె నరసింహ, నాతి రమేష్, సూర్వి పోచయ్య, ఎండి.ఖదీర్ ,నాతి ప్రసాద్, సంజీవ, బుర్ర కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కంచర్ల



**అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 20 (నిఘా న్యూస్):** అబ్దుల్లపూర్ మెట్ మండల పరిధి తారామతిపేట గ్రామంలోని శ్రీ మాతా మహంకాళి అమ్మవారిని బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సినీ హీరో అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ గ్రామ పంచాయతీ సభ్యులు మూల కిరణ్ కుమార్ గౌడ్ వారిని శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

### ఎమ్మెల్యే తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**చంద్రగిరి, మార్చ్ 20 (నిఘా న్యూస్):** పాకాల మండలం దామలచెరువు పంచాయతీలోని కొండేపల్లి, కొమ్మేపల్లి, హరిజనవాడ, రాజీవ్ కాలనీ, బాలిరెడ్డిగారిపల్లి, ఎస్టీకాలనీ, ఇందిరానగర్, మబ్బు నాయనపల్లి, గొల్లపల్లి, హరిజనవాడ,చిటిమినాయనిచెరువు పల్లి, జోగులవారి ఇండ్లు, మంగినాయనిపల్లిలలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గడపగడపకు మీతోనే మీ మోహిత్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మధ్యాహ్నం మబ్బునేని రఘుపతి గృహం వద్ద వైఎస్ఆర్ సీపీ నాయకులకు, కార్యకర్తలకు భోజన ఏర్పాట్లను చేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రతి పంచాయతీలో అభివృద్ధి పరులను ప్రజలు గుర్తించి రాబోయే ఎన్నికల్లో షేర్ఇట్ మోహిత్ రెడ్డి ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలుపు విజయానికి కృషి చేయాలని తెలిపారు. మరింత అభివృద్ధి జరగాలంటే మరో సారి జగనన్నను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపి నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు,

## సత్యవేడులో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**తిరుపతి, మార్చి 20 (నిఘా న్యూస్):** సత్యవేడు పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాల బిఎస్.యఫ్.తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన సత్యవేడు పోలీసులు. సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఐపీఎస్.ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా పుత్తూరు సబ్ డివిజన్, సత్యవేడు పోలీస్ స్టేషన్ పరిధిలో సత్యవేడు సర్కిల్ సీఐ దివాకర్ రెడ్డి, ఎస్సై వీరాంజనేయులు, బిఎస్.యఫ్.అసిస్టెంట్ కమాండెంట్ జితేంద్ర సింగ్ ఆధ్వర్యంలో దాసు కుప్పం, సిరునంబాదూరు, మదనంబేడు గ్రామాల పరిధిలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లకు ధైర్యం కలిగించడానికి, ఓటర్లను చైతన్యవంతులు చేయుటకు బుధవారం కేంద్ర సాయుధ బలగాలతో కవాతు (ఫ్లాగ్ మార్చ్) ను సత్యవేడు పోలీసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు పోలీస్ స్టేషన్ సిబ్బంది బిఎస్.యఫ్.బలగాలు పాల్గొన్నారు.

## ఎఫ్ ఆర్టీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా అజయ్



**తిరుపతి, మార్చి 20 (నిఘా న్యూస్):** ఫోరమ్ ఫర్ ఆర్టీఐ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా తిరుపతికి చెందిన మాథ్స్ అకాడమీ ప్రిన్సిపాల్ కె.అజయ్ ప్రసన్న కుమార్‌ను జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ నియమించారు. ఎన్నో ఏళ్లుగా ఎందరో విద్యార్థుల భవిష్యత్తు ను అజయ్ తీర్చి దిద్దారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్,ప్రముఖ శాస్త్ర సాంకేతిక, రాజకీయ వ్యక్తులతో పరిచయాలు కలిగిన అజయ్ సమాజ అభ్యున్నతికి విద్యారంగమే కాకుండా పలు సేవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంచి క్రమ శిక్షణ కలిగిన అజయ్ ప్రసన్న కుమార్ అనేక కళాశాలలో అధ్యాపకుడిగా చేసి విద్యార్థుల భవిష్యత్ ను తీర్చి దిద్దారు.స్వయంగా కోచింగ్ సెంటర్ అకాడమీని స్థాపించి విద్యార్థులకు ప్రయోజనం కలిగేలా మంచి విద్యను అందిస్తున్నారు. అజయ్ అంకిత భావం ను గుర్తించిన చంద్రమోహన్ సమాచార హక్కు చట్టం, హ్యూమన్ రైట్స్ పై అవగాహన కల్పిస్తున్న ఫోరమ్ ఫర్ ఆర్టీఐ లో చేరాలని కోరారు. మేధావులు ఆర్టీఐ పరిరక్షణ కోసం ముందుకు రావాలి అన్న పిలుపు ను అందుకొని అజయ్ ఫోరమ్ ఫర్ ఆర్టీఐ లో చేరారు. రాష్ట్ర కార్యదర్శిగా నియమింప బడటం పట్ల అజయ్ మిత్రులు అభిమానులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా తిరుపతి నుండే ఇటీవల రాష్ట్ర మహిళా అధ్యక్షులుగా చంద్ర కళారెడ్డి నియమించబడటం విశేషం అన్నారు.

## భాగ్యలక్ష్మి అమ్మవారి సేవలో గవర్నర్



**చార్మినార్, మార్చ్ 20 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు చేపట్టిన అనంతరం చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం గవర్నర్ కు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# వైసిపికి ఫ్యాన్ కన్నా... గొడ్డలి గుర్తు కరెక్టేమో ..?

### టిడిపి బీసీ సెల్ నాయకుల ఆరోపణ

### మానయ్యను టిడిపి కార్యకర్తలు చంపడం దారుణం



**తిరుపతి, మార్చి 20 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గొడ్డలి కలిసి వచ్చినట్లుందని, దాన్నే ఆ పార్టీ నేతలు వైసిపి గుర్తుగా పరిగణిస్తే మరీ బావుంటుందని తిరుపతి తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు అన్నారు. బీసీ నాయకులు మునయ్య దారుణ హత్యను వారు బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఖండించారు. ప్రజాగళం సభకు జనాలను తీసుకెళ్లిన పాపానికి ఆయన్ను హత్య చేయడం హేయమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలవేళ వైసిపి మరింత రాజకీయ హింసకు దిగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మరో 50 రోజుల్లో కుర్చీ దిగి ఇంటికి పోయే ముందు కూడా జగన్ హింస రాజకీయాలను ప్రోత్సహించడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ఓటమి భయంతోనే వైసీపీ మూకలు ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ లో అసలు శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయా? అని తెలుగు తమ్ముళ్లు అనుమానం వ్యక్తం చేశారు. కోడ్ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ కూడా రాష్ట్రంలో శాంతిభద్రతలపై తక్షణమే దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో పెచ్చరిలుతున్న రాజకీయ హింస, శాంతి భద్రతల పరిస్థితి పై సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అంతేకాక మునయ్య హత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి బీసీ నాయకులు ఆనంద్ యాదవ్, జగన్నాథం, జ్ఞాన శేఖర్, ఆముదాల తులసీదాస్, శంకర్, రామారావు, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా అమరేందర్




**వలిగొండ, మార్చి 20 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల బీజేవైఎం నాయకులు రేగూరి అమరేందర్ కి భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందించిన యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పాశం భాస్కర్ జిల్లా బిజేవైఎం అధ్యక్షులు పట్నం కపిల్. అనంతరం బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా నియామకం పత్రం అందుకున్న రేగూరి అమరేందర్ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా బీజేవైఎం కార్యదర్శిగా నియమించిన జిల్లా అధ్యక్షులుకి జిల్లా నాయకులకు ధన్యవాదములు తెలిపారు. నా ఈ నియామకానికి సహకరించిన సీనియర్ నాయకులు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఏలే చంద్రశేఖర్, దంతూరి సత్తయ్య గౌడ్, సిఎన్ రెడ్డి అదేవిధంగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ బంధారపు లింగస్వామి రాచకొండ కృష్ణ బందారపు రాములు జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి మారోజు అనిల్ మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ కు ధన్యవాదాలు తెలియజేశారు. నాపై నమ్మకంతో జిల్లా బీజేవైఎం కార్యదర్శిగా నియామకం చేసిన నాయకులకు వారి నమ్మకాన్ని మమ్ము చేయకుండా బీజేవైఎం అభివృద్ధి కి రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బీజేవైఎం తరఫున పనిచేసి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ని గెలిపించడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా నేను నా వంతు బాధ్యతగా పనిచేస్తానని ఆయన అన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

### జిల్లా ఎన్నికల అధికారి విపి.గౌతమ్



**ఖమ్మం, మార్చి 20 (నిఘా న్యూస్):** పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ విపి. గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలంలోని పెద్దతాండ మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల,మద్దులపల్లి మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల, పొన్నెకల్ కేంద్ర ప్రాధమికోన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమున్న చోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరిపోను వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. స్వీప్ కార్యాచరణ లో భాగంగా కాంపౌండ్ గోడలపై ఓటరు అవగాహనకు సంబంధించి నినాదాలు వ్రాయించాలన్నారు. భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధుల సిబ్బందికి వసతికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజలకు పాఠశాలను చూడగానే, ఇందులో పోలింగ్ కేంద్రం ఉన్నదనే ప్రత్యేకత కనిపించాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, విద్యాశాఖ ఇఇ నాగశేషు, ఖమ్మం రూరల్ ఎంపిడివో ఎస్.కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్, మండల విద్యాధికారి శ్యాంసన్, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే దరఖాస్తులను స్వీకరిస్తున్న తెలుగు సేన

### మారుమూల ప్రాంతాల నుండి అందుతున్న దరఖాస్తులు బీ సత్యారెడ్డి



**విశాఖపట్నం, మార్చ్ 20 (నిఘా న్యూస్):** తెలుగు సేన జాతీయ పార్టీ లో జోరు గా ఉత్తరాంధ్ర లో ఎం ఎల్ ఏ అభ్యర్థుల స్వీకరణ జరుగుతుంది. విశాఖ ఉక్కు ఉద్యమము నుండి లేచిన పార్టీ ఢిల్లీ ఎర్ర కోట పై జెండా ఆవిష్కరణ చేసుకున్న పార్టీ నేడు ఉవ్వేతున్న పార్టీ లో ఎం ఎల్ ఏ టికెట్ కు పోటీ పడుతూ మారుమూల ప్రాంతం మాడుగుల లాంటి నియోజక వర్గం అభివృద్ధి కి ఇటువంటి ఉద్యమ పార్టీ ఎంతో అవసరం అని మాజీ సర్పంచులు, ఎం పి టి సి లు, నుండి ఎం ఎల్ ఏ అభ్యర్థుల వినతులు వస్తున్నాయి. మరో ప్రాంతం నెల్లిమర్ల విజయనగరం నుండి ప్రముఖ మైన పార్టీ లో సీట్ ఆశించి రాలేదని నిరాశ లో ఉన్నవారికి ఈ తెలుగు సేన పార్టీ ఎంతో దన్నుగా ఉంది స్థానిక నాయకులు అన్నారు. సత్య రెడ్డి ,గద్దరు తోడు విశాఖ ఉక్కు కోసం చేసిన ఉద్యమం వలన కేంద్రం కాస్త వెనుక అడుగు వేసింది అని. పదవి లేకుండా ఓ సినిమా పరం గా ఇంత మార్పు చేసిన అతను నేడు ప్రత్యక్ష రాజకీయాల్లో కి వస్తె మరింత అభివృద్ధి చెందుతుంది ఈ ఉత్తరాంధ్ర ప్రాంతం అని అన్నారు. మార్చ్ చివరి నాటి కి ఏం ఎల్ ఏ టికెట్ విషయంలో కొలిక్కి వచ్చే నేపథ్యంలో ఇచ్ఛాపురం నుండి తుని వరకు, ఇటు విశాఖ నుండి పాడేరు వరకు పట్టణం పల్లె కొండ కొన తేడా లేకుండా అన్ని ప్రాంతం లో నేతలు మద్దతు తనకు వస్తుందని సత్య రెడ్డి తెలిపారు.

## కూటమి అభ్యర్థిగా స్థానికుడికే అవకాశం ఇవ్వండి

### టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ విజ్ఞప్తి



**తిరుపతి, మార్చి 20 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో వైకాపాను తరిమికొట్టాలనే లక్ష్యంతో బిజెపి,టిడిపి,జనసేన పార్టీల పొత్తులో భాగంగా మహాకూటమిగా ఏర్పడిందని ఈ ఆశయ సాధనను నెరవేర్చాలంటే కూటమి తిరుపతి ఎమ్మెల్యే జనసేన అభ్యర్థి స్థానికుడై ఉండి గెలుపు అవకాశాలుండే వ్యక్తిని బరిలో దింపితే పొత్తు అధిష్టానాలా ఆశయం నెరవేరుతుందని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ విన్నవించుకున్నారు. బుధవారం ఆమె నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ గెలిచే అవకాశాలు ఉన్న తిరుపతిని తెలిసి పోగొట్టుకుంటారేమో అన్న అనుమానంతో జాగ్రత్త వహించాలని తిరుపతి తెలుగుదేశం పార్టీ నాయకులు కోరుతున్నారని తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో... ఆర్టిఐ క్యాలెండర్ ఆవిష్కరణ



**పామర్రు, మార్చ్ 20 (నిఘా న్యూస్):** ఫోరం ఫర్ ఆర్.టి.ఐ జాతీయ అధ్యక్షుడు ప్రత్తిపాటి చంద్రమోహన్ ఆదేశాల మేరకు పామర్రు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పామర్రు నియోజకవర్గ తెలుగుదనం అభ్యర్థి వర్ల కుమార్ రాజా చేతుల మీదుగా ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ నాడ విక్టర్ పాల్. జిల్లా ప్రెసిడెంట్ కాకి రాజశేఖర్. డిస్ట్రిక్ట్ యూత్ ప్రెసిడెంట్ ఒరుగంటి శ్రీను. డిస్టిక్ నెంబర్ డొక్కు వెంకట్ (కారకంపాడు) డిస్ట్రిక్ట్ నెంబర్ చిగురుపల్లి సుబ్రహ్మణ్యం.

## పాలేరులో క్రికెట్ పోటీలను ప్రారంభించిన తుంబూరు



**,ఖమ్మం మార్చి 20 (నిఘా న్యూస్):** నాయుడుపేట యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎ ా ల ే ం ు నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బుధవారం ప్రారంభించారు. నాయుడుపేట మైదానంలో జరుగుతున్న ఈ పోటీలను నాయుడుపేట యూత్ బాధ్యులు జి.సాయి, పి.సాయి, ఏసు పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దయాకర్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ హయాం లో గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభ వెలికితీయడం జరుగుతోందని హామీ ఇచ్చారు. ఇందుకోసం మంత్రి పొంగులేటి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని తెలిపారు.ఈ ప్రారంభ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్మూర్తి నాయక్, కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, అజ్మీరా కిశోర్ నాయక్, ఏనుగు వెంకట్ రెడ్డి,తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి,మద్ది వీరా రెడ్డి, ముత్యం కృష్ణారావు, తోట వీరభద్రం,గునిగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ గడ్డం సమ్మయ్యకు సన్మానం



**దేవరుప్పుల, మార్చి 20 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం, అప్పిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాతకమైన పద్మశ్రీ బిరుదుతో సత్కరించిన విషయం తెలిసిందే.అందులో భాగంగానే నేడు మొదటిసారిగా దేవరుప్పుల మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ హుస్సేన్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ,పోలిస్ ఎస్సై ఎం.చెన్నకేశవులు,ఉప తహశీల్దార్ నవీన్ కుమార్,ఆర్ఐలు ఆంధ్రయ్య, రాజు, సిబ్బంది, తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

### జాటోత్ టాను నాయక్...

# వర్ధంతి సభను అధికారికంగా నిర్వహించాలి

- టాను నాయక్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి
- సేవలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్



**దేవరుప్పుల, మార్చి 20 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని ధర్మపురం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జాటోత్ టాను నాయక్ 74వ వర్ధంతి సభ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సమావేశానికి సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సేవలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్, ఉపాధ్యక్షులు పరశురాం నాయక్, సికిందర్ నాయక్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం నాయక్, సేవాఘడ్ పీఠాధిపతి రమేష్ మహారాజ్ ఎస్పీ నాయక్ ప్రొఫెసర్ రాజారాం ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్రంలో భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నే వారిదే భూమి అని పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు గిరిజన ముద్దుబిడ్డ జాటోత్ టాను నాయక్ వర్ధంతినీ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అలాగే ట్యాంక్ బండ్ పై అలాగే ఆయన జన్మించిన ఊరిలో తాను నాయక్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఆయన జన్మించిన తండా పేరుని చేంజ్ చేసి అతని పేరు పెట్టాలని అదేవిధంగా ఆయన గురించి పాఠ్యాంశంలో చేర్చాలని ప్రతి గిరిజన తండాలలో సేవాలాల్ మరియు జగదాంబ మాత గుడి నిర్మాణాలు చేపట్టాలని ఆయన అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు10 సంవత్సరాల కాలం గడుస్తున్న కూడా ఇప్పటివరకు ధర్మపురం గ్రామంలో పోరాట యోధుడు అయినటువంటి టాను నాయక్ విగ్రహాన్ని ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని వారు అన్నారు అదేవిధంగా దేశంలో పెరిగిన గిరిజన జనాభా ప్రకారం ఏడు శాతం నుండి 12 శాతానికి గిరిజన రిజర్వేషన్లు పెంచకుండా అగ్రవర్ణ పేదల పేరుతో 10 శాతం పెంచిందన్నారు, గిరిజన తెగల భాషలను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చడం లేదు, తెలంగాణలో పెంచిన 10 శాతం గిరిజన రిజర్వేషన్ జీవో 33 ను 9వ షెడ్యూల్ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేసిందన్నారు, వేలాదిమంది గిరిజన యువతకు ఉపాధి కల్పించే బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయలేమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడం అవకాశ వాదానికి నిదర్శనం అన్నారు, గిరిజనులకు 80 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఏర్పాటు చేయాల్సిన గిరిజన యూనివర్సిటీని కేవలం ఏడు శాతం రిజర్వేషన్ ఏర్పాటు చేస్తూ గిరిజనులకు అన్యాయం చేస్తుందన్నారు, యురేనియం తవ్వకాలతో నల్లమల్ల అడవులను ధ్వంసం చేసేందుకు సిద్ధపడిందన్నారు, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి గిరిజనులు గుణపాఠం చెప్పాలని ఉద్దేశంతోనే గిరిజన హక్కులకు గర్జనను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాము నాయక్ వారసులు, కుటుంబ సభ్యులు జాటోత్ బాపూజీ రామ్ చందర్ జాటోత్ ఆనంద్ అజ్మీర హరియ సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు బానోతు మహేందర్ భూక్య రాజు విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి లావుడియా అనిల్ చౌహన్, నర్మెట మండల అధ్యక్షులు ధరావత్ రమేష్ నాయక్, ఉపాధ్యక్షులు ధరావత్ బిక్షపతి, సుమన్ తరిగొప్పుల మండల అధ్యక్షులు అల్వతి, దేవరుప్పుల మండల అధ్యక్షులు కొనుసోతు భీకు విద్యార్థి సేన జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ శ్రీనివాస్ శ్రీనివాస్ రవి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీగా... నామాపై బిజెపి గురి

### బిజెపి అభ్యర్థిని నేనే అంటున్న జలగం వెంకట్రావు

**,ఖమ్మం మార్చ్ 20 (నిఘా న్యూస్):** ఖమ్మం ఎంపీ సీటు తెలంగాణ రాజకీయాల్లో కాకరేపుతోంది. ప్రధానపార్టీలన్నీ కన్నేయడంతో ఉమ్మడిజిల్లాలో ఉన్న ఈ ఒకేఒక్క పార్లమెంటు సీటు పొలిటికల్‌గా పొగలురాజేస్తోంది. సెగలు గక్కుతోంది. అప్ కీ బార్.. చార్ సౌ పార్ అంటున్న బీజేపీ ఈ దఫా దక్షిణాదిన దంచికొట్టాలని భావిస్తోంది. సౌత్‌కు ముఖద్వారం లాంటి తెలంగాణలో మెజార్టీ స్థానాలు గెలవాలన్న కసితో పనిచేస్తోంది కమలదళం. అందుకే ఖమ్మం గుమ్మంలో అభ్యర్థి ఎంపికపై బీభత్సమైన కసరత్తు చేస్తున్నారు కాషాయ పెద్దలు. ఇప్పుడు దేశవ్యాప్తంగా ఎంత ఊపున్నా. ఖమ్మంలో బీజేపీకి బలమైన నాయకత్వం లేదు. దీంతో, ఇటీవల బీఆర్ఎస్ నుంచి పార్టీలోకి వచ్చిన మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావుకే ఖమ్మం ఎంపీ సీటు ఖాయమనే ప్రచారం జరిగింది. ఆయనను పార్టీలోకి తీసుకున్నది కూడా అందుకేనన్న ముచ్చటా వినిపించింది. కాకపోతే ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. అయితే, ఖమ్మం గెలవాలంటే క్యాస్ట్ ఈక్వెషన్స్ కచ్చితంగా ఫాలో అవ్వాల్సిందేనని కమలం పెద్దలు. కాస్త లేట్‌గా అయినా తెలుసుకున్నట్టు అనిపిస్తోంది. కమ్మ సామాజికవర్గంతో పాటు, ఏపీ బేస్డ్ పబ్లిక్ ఎక్కువగా ఉండే ఖమ్మంలో%గా% పొలిటికల్ లెక్కలు వేరేలా ఉంటాయి. అందుకే, బలమైన కాంగ్రెస్ మూలాలు ఉన్న జలగం వెంకట్రావును కాస్త హోల్డ్‌లో పెట్టి మరో నేత కోసం బీజేపీ ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే జలగం మాత్రం.. సీటు తనకే వస్తుందన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏపీలో టీడీపీతో పొత్తు కుదిరింది కాబట్టి దాన్ని ఖమ్మం సీటు విషయంలో అప్లయ్ చేయాలనుకుంటోంది బీజేపీ. టీడీపీకి వెన్నుదన్నుగా నిలిచే కమ్మవర్గం ఖమ్మంలో బలంగా ఉంది. కాబట్టి, అక్కడ టీడీపీ మూలాలు ఉన్న బలమైన నాయకుడి కోసం ఖమ్మం సీటును హోల్డ్‌లో పెట్టింది బీజేపీ. అయితే,



ఖమ్మంలో టీడీపీ బేస్ ఉన్న బడా నాయకుడు నామా నాగేశ్వరరావు. ఆయనకు టీడీపీ నుంచి గెలుపొందిన హిస్టరీ కూడా ఉంది. అందుకే ఆయనైతే కచ్చితంగా ఈ సీటును గెలవగలమని అంచనా వేస్తోంది బీజేపీ. అయితే, సిట్టింగ్ ఎంపీగా ఉన్న నామాను మరోసారి తమ అభ్యర్థిగా ప్రకటించింది బీఆర్ఎస్. ప్రచారం కూడా మొదలైంది. అయినా సరే కమలం నేతలు ఆయనతో టచ్‌లో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. మరి, ఈ టచ్ పాలిటిక్స్‌తో ఏం జరగబోతోందన్నదే ఆసక్తి రేపుతోంది. ఖమ్మం బరిలో నామా బీఆర్ఎస్ నుంచే నిలబడతారా బీజేపీ సైడ్ తీసుకుంటారా అన్నదే ఇప్పుడు సస్పెన్స్. అనూహ్య పరిణామాలు జరిగితే బీఆర్ఎస్ ఏం చేస్తుందన్నది చూడాలి. సేమ్ టు సేమ్ బీజేపీ ఫార్ములాలోనే మరో కమ్మ సామాజికవర్గం నేతను బరిలో దింపుతుందా? అనేది తెలియాల్సి ఉంది. ఒకవేళ నామా సైడ్ మారిస్తే.. జలగం మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్తారా? లేక అధిష్ఠానం ప్రకటించిన అభ్యర్థికి మద్దతిస్తారా? అన్నదీ ఆసక్తికర విషయమే. అటు కాంగ్రెస్‌లో ఇప్పటికే టిక్కెట్ కోసం నేతల మధ్య వార్ నడుస్తోంది. పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, మల్లు నందిని మధ్య నువ్వానేనా అన్నట్టుగా టిక్కెట్ వార్ నడుస్తోంది. అటు తుమ్మల తనయుడు కూడా సీటు కోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్‌లోకి వెళ్లినా ప్రయోజనం ఉండదు కాబట్టి జలగం తిరిగి గులాబీ గూటికి వచ్చేస్తారా అన్నది చర్చనీయాంశంగానే మారింది.

## ధర్నాలతో ప్రజలను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్



**దేవరుప్పుల, మార్చి 20 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ధర్నాలు చేసుకుంటూ ప్రజలను ఇబ్బంది పెడుతుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో జరిగిన సంస్థ గత విషయాలను ప్రజలపై రుద్ది ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం జరుగుతుందని, ధర్నాలు చేయదలుచుకుంటే వారి జిల్లా కార్యాలయంలో గానీ,రాష్ట్ర కార్యాలయంలో గాని చేయాలని, ప్రజలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, మండల కేంద్రంలోని ప్రజలు దొర పెత్తనానికి అంతం చేస్తే ఇప్పుడు దొరసానొచ్చి ప్రజలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయడం జరుగుతుందని,ఈ ప్రజల పరిస్థితి పెనం నుండి పోయి లొపడ్డట్టు అయిందని, పేద ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు అన్నారు.

## మండల అధ్యక్షుని మార్పుతో రోడ్డెక్కిన మహిళలు



**దేవరుప్పుల, మార్చి 20 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఉండి కార్యకర్తలకు అనుక్షణం అందుబాటులో ఉంటూ నిరంతరం మండలంలో కాంగ్రెస్ పార్టీనీ ముందుకు నడిపించి,యూత్ కు పెద్ద పీటవేసిన నాయకుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను అకారణంగా పదవినుంచి తొలగించి ప్రస్తుతం జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షునిగా ఉన్న నల్ల శ్రీరామ్ ను దేవరుప్పుల మండల అధ్యక్షుడిగా నియమించిన పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్లకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దేవరుప్పుల మండలకేంద్రంలోని జనగామ–సూర్యపేట రహదారి చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి ధర్నా,రాస్తారోకో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మహిళలు,మహిళా నాయకురాళ్లు,ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. తక్షణమే పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను అధ్యక్ష పదవి మార్పును విరమించుకోవాలని,లేకుంటే మరో ఉద్యమానికి నాంది పలుకుతామని హెచ్చరించారు. సంఘటన స్థలానికి చేరుకున్న మండల ఎస్సై చెన్నకేశవులు,సిబ్బంది పాల్గొని ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## కూచిపూడి కళాకారులకు ఘన సన్మానం



**హైదరాబాద్, మార్చి 20 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం కూచిపూడి నృత్య కళాకారులు శాహిశ్రీ, కందునూరి శ్రేయంసి, కెవి.యశశ్విని, బుజ్జి పరిణిత, పంగా హైమావతిలను తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ శాలువా, పూలమాల మెమెంటోతో సన్మానించారు. చిత్రంలో ప్రముఖ విద్యావేత్త జక్కుల విజ్ఞతతో పాటు కో–ఆర్డినేటర్లు ఆర్.వైష్ణవి, బి.వైష్ణవి యాదవ్, ఇ.మానస యాదవ్, ప్రణయ గౌడ్, సుచిత్ర, కుమారి ఏ.శశి గౌడ్, సంధ్య ఉన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### తెలంగాణ ఉద్యమకారుల్ల ఫోరంలో చేరికలు



**కాప్రా, మార్చ్ 20 (నిఘా న్యూస్):** సామాజిక తెలంగాణ తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం, ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమ బోర్డు ఏర్పాటుకై పోరాటం చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరంలో భాగస్వామ్యం కోసం ముందుకొచ్చిన ప్రతి ఉద్యమకారుడిని అభినందించారు. బుధవారం ఉప్పల్ నియోజకవర్గ, కాప్రా సర్కిల్ పరిధిలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉప్పల్ నియోజకవర్గ చైర్మన్ తాడూరి గగన్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా దమరపల్లి నర్సింహా రెడ్డి, రాష్ట్ర కో–ఆర్డినేటర్ గా.కీర్తి శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా చిలుకూరి అఖిలేష్, ప్రొఫెసర్ సి.హెచ్. పరందాములు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కో–ఆర్డినేటర్ గా దొమ్మటి కిరణ్ కుమార్ రావును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. చీమ శ్రీనివాస్ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి దామరపల్లి నరసింహారెడ్డి. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కోఆర్డినేటర్ దొమ్మటి కిరణ్ కుమార్ రావు, కోరారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఉద్యమకారులందరూ ఏకతటీ పైకి వచ్చి అప్పులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ అవకాశం కల్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్. చీమ శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సుదర్శన్ రెడ్డి కన్వీనర్ కందాల బల్దేవ్ రెడ్డి ఉపాధ్యక్షులు జెనిగ విష్ణువర్ధన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్ కోశాధికారి జంగా సుదర్శన్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి బద్దినేని అనంతలక్ష్మి సనత్ నగర్ నియోజకవర్గ చైర్మన్ పూల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికల కోసం సహకరించాలి



### మల్టీ జోన్ ఐజిపి సుధీర్ బాబు

**సంగారెడ్డి, మార్చ్ 20 (నిఘా న్యూస్):** రాబోవు పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందు అన్ని రకాల చర్యలు చేపట్టాలని అంతర్ జిల్లా చెక్ పోస్టుల పటిష్టమైయిన నిఘా ను ఏర్పాటు చేయాలని జిల్లా పోలీసులను ఆదేశించారు. బుదవారం జిల్లా పోలీస్ కార్యలయాన్ని సందర్శించారు. ఎస్పీ కార్యాలయంలో పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ కార్యాలయ అవరణలో మోటర్ వేహికిల్ సెక్షన్ నూతన పోలీస్ క్యాం టిన్ వాటర్ ప్లాంట్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలీసు అధికారులందరు అప్రమత్తంగా వుండలనీ సూచించారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఓటర్లును ప్రలోభాలకు గురి చేయకుండా, డబ్బు, మద్యం, మరే ఇతర అక్రమ రవాణా చేయకుండా పటిష్ట భద్రత సిబ్బందినీ ఏర్పాటు చేయలన్నారు. జిల్లా నలుమూలల అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, ముమ్మర తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్ వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసి జిల్లా కేంద్రం నుండి పర్యాయవేక్షించా లన్నారు. జిల్లా ప్రజలందరు ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి ఉండాలని, జిల్లా ప్రజలెవరైన ఇతర పార్టీలను గాని, వ్యక్తులను గాని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయరాదని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టరాదని పేర్కొన్నారు. ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగించి, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వ్యక్తులపై, వాట్సప్ గ్రూప్ లలో ఫార్వర్డ్ మెసేజ్ పెట్టిన గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అధికారులు సిబ్బంది జిల్లా ప్రజలతో సత్ సంబంధాలు కలిగి ఉండాలని, ఏదైనా సమస్య వచ్చినట్లు సమాచారం రాగానే త్వరితగరిన స్పందించాలని సూచించారు. త్వరగా స్పందించడం వలన నేర తీవ్రతను తగ్గించవచ్చన్నారు. గత ఎన్నికలలో జరిగిన లోపాలు అధిగమించి, మంచి ఫలితాలు రాబట్టాలన్నారు. అధికారులు, సిబ్బంది ఎవ్వరకూడా హెడ్ క్వార్టర్స్ ను వదిలి వెళ్లారాదని, అందుబాటులో వుండాలని ఐ.జి. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎస్పీ రూపేష్ అదనపు ఎస్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డా.కోటేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్



**విశాఖపట్నం, మార్చ్ 20 (నిఘా న్యూస్):** కురుపాం చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, జిల్లా కళింగ వైశ్య సంఘం అధ్యక్షులు, మాజీ జడ్పిటిసి, సామాజికవేత్త అయిన అంధవరపు కోటేశ్వరరావుకు అరుదైన గౌరవం దక్కింది. దశాబ్దాలుగా అని ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తూ వస్తున్నారు. తన సొంత నిధులతో ప్రతి కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి సెయింట్ పాల్స్ థియోలాజికల్ కాలేజ్ గౌరవ డాక్టరేట్ ను ప్రకటించింది. ముఖ్యంగా కరోనా సమయంలో ఆయన తన ప్రాణాలను పణంగా పెట్టి మరి ప్రజలకు సేవ చేయడం కొనియాడ దగ్గర విషయం. ఆ సమయంలో ప్రతి ఇంటికి వెళ్లి మాస్కులు, సానిటైజర్లు, సరుకులు అందించేవారు అలాగే కురుపాం నియోజకవర్గంలో ప్రతిరోజు ఒక ప్రాంతంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టేవారు. ఆయన నిర్విరామ సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ డాక్టరేట్ ను ప్రకటించడం జరిగింది. ఈనెల 21న విశాఖలోని పబ్లిక్ లైబ్రరీలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా అందవరపు కోటేశ్వరరావు మాట్లాడుతూ తనకు ఈ అరుదైన గౌరవం దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సెయింట్ పాల్స్ థియోలాజికల్ కాలేజ్ యాజమాన్యానికి అలాగే తనకు ఎప్పుడు తోడుగా ఉండి అన్ని విధాలుగా సహకరిస్తున్న సనరా– చందు ఆర్ట్స్ మూవీస్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. తన సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని వెల్లడించారు.

## వైభవంగా రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### పూజలు నిర్వహించిన జంగయ్య యాదవ్



**మేడ్చల్, మార్చి 20 (నిఘా న్యూస్):** మేడ్చల్ నియోజకవర్గం, మేడ్చల్ మున్సిపాలిటీ లోని శ్రీశ్రీశ్రీ దాక్షాయని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌర సరఫరాలపై కలెక్టర్ సమీక్ష



**నారాయణపేట, మార్చి 20 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం కలెక్టరేట్లోని తన చాంబర్ లో పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సారి ఖరీఫ్ లో వరిసాగు అంచనా, దిగుబడి గురించి ఆ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎన్ని వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారని అడిగారు. జిల్లాలోని 33 పెట్రోల్ పంపులలో వినియోగదారుల కోసం మూత్ర శాలలు, మరుగు దొడ్లు ఉన్నాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సివిల్ సప్లై డిఎం దేవదాస్, డి ఎస్ ఓ సుదర్శన్ పాల్గొన్నారు.

భాషా సాహిత్యాల...

# పరిశోధనలకు సమాజమే ప్రయోగశాల

### పరిశోధనలో శాస్త్రీయతలపై పెరుగుతున్న అవగాహన

### ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు

**శేరిలింగంపల్లి, మార్చ్ 20 (నిఘా న్యూస్):** ప్రపంచం నిత్యం నూతన సత్యాలను ఆవిష్కరించుకోవడం వల్లనే అభివృద్ధి సాధ్యమని, దీనికి మూలమైంది పరిశోధనలనీ, ఆ పరిశోధనలే మానవాళిని మహోన్నత స్థానానికి తీసుకొని వెళుతున్నాయని హెచ్ సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఆంధ్ర ప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, అనంతపురం వారు బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక అతిథి ఉపన్యాసంలో భాగంగా హెచ్ సియు నుండి ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి అంతర్జాలం ద్వారా ప్రసంగించారు. కొత్తగా ఏర్పడిన ఆ విశ్వవిద్యాలయంలో తెలుగు చదువుతున్న విద్యార్థులకు 'పరిశోధన–మెళకువలు' అనే పేరుతో పరిశోధన పట్ల అవగాహన కోసం ఈ ఉపన్యాసాన్ని ఏర్పాటు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు డా.గరికపాటి గురజాడ తెలిపారు. ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు తన ప్రసంగంలో శాస్త్రీయ విధానమే పరిశోధన అనీ, దాని కోసం ఎంతో అనుభవంతో అందించిన పుస్తకాలు, ప్రసంగాల ద్వారా పరిశోధనల్లోని మెళకువలను గ్రహించాలని అన్నారు. తెలుగులో సాహిత్యం, భాష, జానపద సాహిత్యం, సంస్కృతీ–చరిత్రలనే విభాగాలుగా పరిశోధనలు జరుగుతుంటాయనీ, భాషా సాహిత్యాల పరిశోధనలకు సమాజమే ప్రయోగశాల వంటిదనీ ఆచార్య దార్ల వివరించారు. క్షేత్ర పర్యటనలో సేకరించిన సమాచారం ఆధారంగా రూపొందేపరిశోధనలు మౌలికమైన అంశాలను అందిస్తాయనీ, అటువంటివాటిని పరిమాణాత్మక పరిశోధన (క్వాంటిటేటివ్ రీసెర్చ్)లని పిలుస్తారన్నారు. సమస్య పరిష్కారానికి, సత్యాన్వేషణకు క్షేత్ర పర్యటన ద్వారా అనుభవ పూర్వకంగా ప్రయత్నించే పద్ధతి దీని ద్వారా జరుగుతుందన్నారు. భాషలో, సంస్కృతిలో వస్తున్న మార్పుల్ని కనుగొనడానికి పరిమాణాత్మక పద్ధతి ఉపయోగపడుతుందని ఆచార్య వెంకటేశ్వరరావు వివరించారు. అప్పటికే ఉన్న వివిధ సిద్ధాంతాలను, చారిత్రక స్థితిగతులను ఆధారంగా చేసుకుంటూనే జీవిత చరిత్రలను, కావ్య పరిణామాలను, వాటి కార్య కారణాల తాత్విక పరిణామాలను గుణాత్మక పరిశోధన (క్వాలిటేటివ్ రీసెర్చ్) పద్ధతి వల్ల తెలుసుకోవచ్చని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు సోదాహరణంగా వివరించారు. ప్రస్తుతం తెలుగు భాషా సాహిత్యాల పరిశోధనల్లో పునర్




వైభవాన్ని పొందటానికి దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో యువకులు అధ్యాపకులుగా ప్రవేశించటంతో తెలుగు పరిశోధనలల్లో కొత్త ఆశలు కనిపిస్తున్నాయన్నారు. సైన్స్, సామాజిక శాస్త్రాలలో జరిగే పరిశోధనల మాదిరిగానే తెలుగు భాషా సాహిత్య రంగాలలో కూడా శాస్త్రీయంగా జరగాలనే తపనతో శైలీ పత్రాలను అనుసరించడం, పరిశోధన పత్రం/సిద్ధాంత గ్రంథాన్ని రాసే పద్ధతులపై ప్రత్యేక శిక్షణను తీసుకోవడం వంటివన్నీ అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ కనిపించడం మంచి పరిణామమని ఆచార్య దార్ల పేర్కొన్నారు. హెచ్ సియు, ఉస్మానియా, యోగి వేమన, ఆంధ్ర, ఢిల్లీ, మద్రాసు, కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయాల్లో ఈ మధ్య తెలుగు పరిశోధనలపై సదస్సులు, వర్క్ షాపులు, ప్రత్యేక ఉపన్యాసాలు జరుగుతున్నాయని, అది తెలుగు పరిశోధనకు శుభపరిణామమని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. పరిశోధక విద్యార్థులు వివిధ అంశాలపై చర్చించి, తమకు వచ్చిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డా.బత్తుల అశోక్ కుమార్ స్వాగతం పలికి, వందన సమర్పణ చేశారు.

## కబ్జాలను గుర్తించారు...

# కమిషన్లకు అమ్ముడు పోయారు..?

- కమిషన్ల మత్తులో నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు
- యాప్రాల్ నాగిరెడ్డి గొలుసు కట్ట చెరువు కబ్జా
- నాగిరెడ్డి గొలుసు కట్ట చెరువు విస్తీర్ణం 19.5 ఎకరాలు
- ప్లానింగ్ కమిషన్ చైర్మన్ చిన్నారెడ్డికి ఫిర్యాదు చేసిన జేఏసీ



**యాప్రాల్, మార్చి 20 (నిఘా న్యూస్):** యాప్రాల్ లో నాగిరెడ్డి చెరువును కబ్జాల నుండి కాపాడాలని ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి వినతిపత్రం సమర్పించిన యాప్రాల్ జేఏసీ నేతలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువు కబ్జాలను నిర్ధారించిన అధికారులు వాటిని తొలగించడంలో తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో అధిక మొత్తంలో డబ్బులు చేతులు మారుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై కలెక్టర్‌తో మాట్లాడిన ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మల్కాజ్గిరి యాప్రాల్ లో అన్ని కుల సంఘాలు సంఘటితమై ఐక్యకార్యచరణ సమితి (జేఏసీ)గా ఏర్పడి గ్రామ అభివృద్ధి కోసం పాటు బడుచున్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన "మన ఊరు - మన చెరువు" పథకం క్రింద చెరువును కాపాడవలసిన నాయకులే కబ్జాలకు పాల్పడుతున్నారు. ఈ సందర్భంగా జేఏసీ వారు మాట్లాడుతూ మా గ్రామంలోని నాగిరెడ్డి గొలుసు కట్ట చెరువు విస్తీర్ణం 19.50 ఎకరాలు. చెరువు ప్రభుత్వ నాలా సర్వే నెం. 14,32, 47ను ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుండా దోకూరి మధుసూధన్ రెడ్డి (బి ఆర్ ఎస్) స్థానిక నాయకుడు డిఎన్ఆర్ కళ్యాణ మండపం నిర్మించారు. చెరువు కూడ అక్రమణకు గురైనది. అదే ప్రభుత్వ స్థలములో వెంచర్లు వేయుచున్నారు.

దీనిపై సంబంధిత అధికారులు అనగా రెవెన్యూ అధికారులకు, నీటి పారుదల శాఖాధికారులకు గ్రేటర్ మున్సిపల్ హైద్రాబాద్ వారికి పలుమార్లు వినతి పత్రాలు అందజేశామన్నారు. కాని వారి నుండి ఎలాంటి స్పందన కనబడలేదు. గతంలో రంగారెడ్డి కలెక్టర్ రఘునందర్ రావుకు వినతి పత్రం అందజేయగా చూసిన వెంటనే స్పందించి రెవెన్యు డివిజన్ అధికారులకు నాలా సర్వే చేయించి అక్రమాలను తొలగించమని ఆదేశాలను జారీ చేశారన్నారు. దానికి తహసీల్దార్ జులై 22, 2016 లో సర్వేయర్ ను పంపి సర్వే చేసినారు. తహసీల్దార్ కూడ అక్రమణకు గురి అయినాదని రిపోర్టు పంపించారు. అప్పుడు దోకూరి మధుసూధన్ రెడ్డి (బిఆర్ఎస్) నాయకుడు, కార్పోరేటర్, మంత్రి అండదండలతో గుండాలకు డబ్బులు యిచ్చి, వారితో కొట్టించి మమ్ములను హత్య ప్రయత్నం చేశారన్నారు. వారు కొట్టిన దెబ్బలకు మా జేఏసీ వైస్ చైర్మెన్ ఎస్.నారాయణ (70) ఎక్స్ సర్వీస్ మెన్ చనిపోయినాడు.

**జేఏసీ సభ్యులు :** మోటె సాయికుమార్, కొండం రాంరెడ్డి, ధారా భాస్కర్ రెడ్డి, జయరాం, కే.ముకేష్, కీసర రవిందర్, జి.రమేష్, ఆర్.చంద్రశేఖర్ కె.వినోద్, గండు మల్లేష్, మీద పోలిస్ అండదండలతో ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేయించారు. తహసీల్దారు జులై 22, 2016 లో కళ్యాణ మండపం ప్రహారి గోడ కూల్చినారు. చెరువు, నాలా కబ్జాకు గురి అయినాదని జాయింట్ ఇన్స్పెక్షన్ మార్చి14,2022 రోజు రెండవ సారి కూల్చినారు. కాని దోకూరి మధుసూధన్ రెడ్డి స్థానిక నాయకులతో కలసి ప్రభుత్వం మాదని తిరిగి గోడలను నిర్మించినాడు. గత ప్రభుత్వం చెరువుల సుందీకరణ పనులను బిల్డరుకు అప్పగిస్తే వారు కూడ వారికి అనుకూలంగా పనులు చేపట్టినారు. ప్రతి వర్షాకాలంలో కాలనీ వాసులు చాలా ఇబ్బంది పడుచున్నారు. వారు చెరువు మత్తడి, తూమును కూడ కుదించినారు. మేము గత ఏడు సవంత్సరాల నుండి కోర్టు చుట్టూ తిరుగుతున్నాం. కాని కళ్యాణ మండపం కిరాయిలకు యిచ్చి ఆర్థికంగా బలపడి అధికారులకు ప్రలోభాలు పెట్టి మాపై పోరాటం చేస్తున్నాడు. మా గ్రామంలోని నాగిరెడ్డి గొలుసు కట్టు చెరువులోని ఆక్రమణలను తొలగించి, కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని,అలాగే మా చెరువును కాపాడాలని అధికారులను కోరారు. చెరువును ఆక్రమణ దారుల నుండి కాపాడెంత వరకు మా పోరాటం ఆగదని అన్నారు.

## ఆర్ఎంపి వైద్యులకు చట్టబద్ధత కల్పించాలి

### హద్దులు మీరి వైద్యం చేస్తే చర్యలు తప్పవు

### వైద్య సంఘాల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రెడ్డి



**శేరిలింగంపల్లి, మార్చి 20 (నిఘా న్యూస్):** ఆర్ఎంపి, పిఎంపి వైద్యులకు చట్టబద్ధత కల్పించాలని ఆర్ఎంపి,పిఎంపి వైద్య సంఘాల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హైటెక్ సిటీ,పర్వత్ నగర్ కమ్యూనిటీ హాల్లో టిఆర్పిఎస్,పట్టణ గ్రామీణ వైద్యుల సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశానికి ముఖ్య అతిథిగా వైద్య సంఘాల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రెడ్డి హాజరై ప్రసంగించారు. అనవసరంగా వారిపై విజిలెన్స్,వైద్య శాఖ అధికారులు,గత రెండు మూడు నెలలుగా,తనిఖీల పేరుపై భయ భ్రాంతులకు గురిచేసి,ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను తనిఖీలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వాలు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి, జీవోలు విడుదల చేసి,బడ్జెట్ కేటాయించి,శిక్షణ తరగతులు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.గవర్నమెంట్ ఆర్డర్స్ ప్రకారం విధి విధానాలతో కూడిన,శిక్షణా తరగతులు తీసుకొని,ప్రాథమిక సేవ వరకే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు రోగులకు గ్రామీణ వైద్యులు సేవలందిస్తున్నారని తెలిపారు. క్వాలిఫై డాక్టర్లు శిక్షణ ఇచ్చి, ఎక్స్పీరియన్స్ సర్టిఫికేట్ ఇచ్చినా వారే - ఇప్పుడు తనిఖీలు,దాడులు చేయడం బాధాకరంగా ఉందన్నారు. పట్టణ గ్రామీణ వైద్యులు ఇప్పటికీ,ఎప్పటికీ గురువుగా భావించే క్వాలిఫైడ్ డాక్టర్స్ (ఎంబిబిఎస్) ఇలా తనిఖీలు చేయడం సమంజసం కాదని అన్నారు.పట్టణ గ్రామీణ వైద్యులు హద్దు మీరి, మోతాదు మించి, అక్కడక్కడ ఎవరన్నా ఒకరు వైద్య సేవలు అందిస్తే, వైద్యశాఖ, చట్టం, వారి పని వారు చేస్తారని పేర్కొన్నారు. అతి తొందరలో రాష్ట్రంలో ఉన్న వివిధ సంఘాల రాష్ట్ర నాయకులతో హైదరాబాద్‌లో (జేఏసీ) మీటింగ్ ఏర్పాటు చేసి, ముఖ్యమంత్రి, వైద్యశాఖ మంత్రిని, కలసి తనిఖీలు ఆపాలని, శిక్షణా తరగతులు ఇచ్చి,గుర్తింపు చట్టబద్రత కల్పియాలని, సటిఫికెట్స్,ఐడి కార్డ్స్ ఇవ్వాలని కోరుతామన్నారు.

## పోలవరం మండల సర్వ సభ్య సమావేశం

### సమావేశంలో పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు

### సర్వసభ్య సమావేశం ఎన్నికల కోడ్ కు విరుద్ధం కాదు..!



**పోలవరం, మార్చి 20 (నిఘా న్యూస్):** పోలవరం మండలంలో ఎన్నికల కోడ్‌కి విరుద్ధంగా అధికారులు బుధవారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక ఎంపిపి సుంకర వెంకటరెడ్డి అధ్యక్షత వహించి పలు సంక్షేమ కార్యక్రమాల విషయంలో తీర్మానానికి అధికారులతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ ప్రతినిధులతో సమావేశాలు, సమీక్షలు సంక్షేమ పథకాల కార్యక్రమాల్లో పాల్గొనకూడదనే నియమావళిని అతిక్రమించి సమావేశం నిర్వహించారు. ఈ విషయం పై మండల ప్రజా పరిషత్ అధికారిణి జి.శ్రీనుని వివరణ కోరగా 90 రోజుల లోపు ప్రజా ప్రతినిధులతో సమావేశాలు, తీర్మానాలు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా వైసీపీ ప్రజా ప్రతినిధులతో సర్వసభ్య సమావేశం నిర్వహించడం పట్ల పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ సర్వసభ్య సమావేశంలో వైసీపీ ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర వైసీపీ నాయకులు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ బరిలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులు

### ఏడు పార్లమెంట్ 25 అసెంబ్లీ స్థానాలలో పోటీ



**గోకవరం, మార్చి 20 (నిఘా న్యూస్):** సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ నుండి 25 అసెంబ్లీ స్థానాల్లో ఏడు పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేయనున్నట్లు రిపబ్లికన్ పార్టీ ఇండియా (అంబేద్కర్)రాష్ట్ర కార్యవర్గం తెలిపింది. బుధవారం విజయవాడ సీతారాంపురంలో గల పార్టీ కార్యాలయంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకా వెంకటేశ్వర అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగిందని వరప్రసాద్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎన్నికల ఇంచార్జ్ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి.అంజయ్య హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా(అంబేద్కర్) నుండి ఆసక్తి కలిగి పోటీ చేసే అభ్యర్థుల నుండి దరఖాస్తులు తీసుకొని వారికి దశ దిశ నిర్దేశం చేశారు. ఇప్పటివరకు 25 అసెంబ్లీ స్థానాలకు ఏడు పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థులను ఎంపిక చేశారు. మిగిలిన స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల రెండవ జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టా వరప్రసాద్ కార్యదర్శి గుణవతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జానకిరాం ప్రసాద్, దొడ్డ నాగమల్లి రాజు, ఎస్.కె.మోహభుబు, గంజి మురర్జీ రాజు, మట్టే బాబి, కే హరిబాబు, ఏ.రాజేష్, కే రాజేష్, విజయ్ కుమార్ సంపత్ కుమార్, వి.సామ్సంగ్రాజు, సిహెచ్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## డవునూరులో 532 కేజీల గంజాయి స్వాధీనం

**పాడేరు, మార్చి 20 (నిఘా న్యూస్):** అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలోని డవునూరు పంచాయతీలో బచ్చింత గ్రామ శివారులో 532 కేజీల గంజాయి బుధవారం పట్టుబడిందని చింతపల్లి ఏ ఎస్ పి శివ ప్రతాప్ కిషోర్ తెలిపారు. ముందస్తు సమాచారంతో కొయ్యూరు సీఐ వెంకటరమణ ఎస్సై రామకృష్ణ ఎస్సై లోకేష్ కుమార్ తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి గంజాయి స్వాధీనం చేసుకున్నా మన్నారు. గంజాయి నిలువ ఉంచిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశామని మరో వ్యక్తి పరారీలో ఉన్నాడని తెలిపారు.



## ప్రతినెల రూ.20 వేలు...

# వారానికి ఐదు లీటర్ల పెట్రోలు

- కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారి
- ఎల్బీనగర్ సర్కిల్ ఎంటమాలజీ ఫాగింగ్ యూనిట్ ఏఇ మనెమ్మ
- న్యాయం చేయాలని ఎస్ ఈ ని కలసి ఫిర్యాదు చేసిన ఫాగింగ్ యూనిట్ కార్మికులు

**ఎల్బీనగర్, మార్చి 20 (నిఘా న్యూస్):** ప్రతి నెల 20 వేల రూపాయలు ఇవ్వాల్సిందే వారానికి 5 లీటర్ల పెట్రోల్ తమ బండిలో పోయాల్సిందే లేదంటే తమరందరూ ఎలా విధులు నిర్వర్తిస్తారో చూస్తానని బెదిరింపులకు దిగుతూ కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నదని ఎల్బీనగర్ సర్కిల్ ఫాగింగ్ యూనిట్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 15 ఏండ్లుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక కుటుంబంలా కలసి మెలసి తమ పనులను తాము సక్రమంగా చేసుకుంటూ వెళుతున్నామని అన్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం ఎల్బీనగర్ సర్కిల్,కు ఎంటమాలజీ ఫాగింగ్ యూనిట్ ఏ.ఈ.గా మనెమ్మ ఇక్కడకు బదిలీపై రావడం జరిగిందని అప్పటి నుంచి ఏ.ఈ.మనెమ్మ వేధింపులు ఎక్కువయ్యాయని వేధింపులను తట్టుకోలేక సీనియర్ ఎంటమాలజిస్ట్, అధికారి రజిని నీ ఆమె చాంబర్లో కలిసి రాత పూర్వకంగా ఫిర్యాదు చేసి ఏ.ఈ. మనెమ్మ పై తగిన చర్యలు తీసుకోనీ ఏ.ఈ.మనెమ్మను ఇక్కడి నుంచి వేరే చోటకు బదిలీ చేయాల్సిందిగా కార్మికులు విజ్ఞప్తి చేశారు. కాలనీలో బస్తీల్లో దోమల బెడద ఎక్కువైందని ప్రతిరోజు సక్రమంగా దోమల మందు ఫాగింగ్ చేస్తేనే దోమల బెడద నుంచి ప్రజలకు విముక్తి కలుగుతుందని అలాంటిది ఏఈ మనెమ్మ తమ విధులను సక్రమంగా నిర్వర్తించకుండా అడ్డుకుంటున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. అధికారులే ఇలా ఫాగింగ్ సక్రమంగా చేయకుండా అడ్డుకోవడం ఏంటని కార్మికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఏ.ఈ. మనేమ్మ కార్మికుల విధులకు అడ్డు తగలకుండా సక్రమంగా విధులు నిర్వర్తించేందుకు ఉన్నతాధికారులు మనెమ్మ పై తగిన చర్యలు తీసుకోవాలని అలాగే ఇక్కడ నుండి వేరే చోటకు బదిలీ చేయాలని కార్మికులు ఉన్నతాధికారులను విజ్ఞప్తి చేశారు. కార్మికులే తనను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారని ఆడ మనిషిని అని కూడ చూడకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఎస్సీ రజినీకి ఫిర్యాదు చేయడంతో ఎస్సీ రజిని మనేమ్మకు చివాట్లు పెట్టి మరో మారు కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగిందన్న ఫాగింగ్ కార్మికులు.



ఎ.ఈ.మనేమ్మ కు సంబంధించిన స్కూటీలో కార్మికునితో ప్రభుత్వ పెట్రోల్ పోయించుకుంటున్న దృశ్యం

# కాంగ్రెస్ బీఆర్ఎస్ కు తేడా ఏముంది..!

- రైతులకు ఇచ్చిన హామీలన్నీ ఏమైనాయి
- అకాల వర్షానికి నష్టపోయిన పంటలను పరిశీలించిన బండి



**గంభీరావుపేట, మార్చి 21 (నిఘా న్యూస్):** ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకిచ్చిన హామీలన్నీ ఎందుకు అమలు చేయడం లేదు. పంట నష్టపోతే తక్షణమే నష్టపరిహారం అందేలా పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామన్నరు. ఏమైంది ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తామన్నరు ఏది. రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేల సాయం అందిస్తమన్నరు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పంటలకు అనుసంధానిస్తామని హామీ ఇచ్చారు. రైతులు పండించిన పంటకు క్వింటాల్ కు 5 వందల రూపాయల బోనస్ ఇస్తామన్నరు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నరు. అధికారంలోకి వచ్చి 100 రోజులైంది. వీటిలో ఒక్కటంటే ఒక్క హామీనైనా అమలు చేశారా. కాంగ్రెస్ పాలనకు, బీఆర్ఎస్ పాలనకు తేడా ఏముంది. అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండలంలో వడగండ్ల వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను బండి సంజయ్ పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడొద్దని, ప్రభుత్వం నుండి సాయమందేలా క్రుషి చేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం ముస్తాబాద్, గంభీరావు పేటలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమదేవి, స్థానిక నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాల్లో అకాల వర్షానికి వేలాది ఎకరాల పంట నష్టం జరిగినట్లు మా ద్రుష్టికి వచ్చింది. ఈ జిల్లాలోనే వందలాది ఎకరాల పంట నీళ్లపాలైంది. ప్రక్రుతి వైపరీత్యాల సమయంలో రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పంటలకు అనుసంధానిస్తామని హామీ ఇచ్చారు. రైతులు పండించిన పంటకు క్వింటాల్ కు ఐదు వందల రూపాయల బోనస్ ఇస్తామన్నారు.అధికారంలోకి వచ్చి 100 రోజులైంది. మరి ఏమైంది. మరి కాంగ్రెస్ కు, బీఆర్ఎస్ ప్రభుత్వానికి తేడా ఏముందని ఆయన ప్రశ్నించారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలు తెలుసుకోవాలి. పంట నష్ట పోయిన రైతులకు తక్షణ సాయంగా ఎకరాకు 20వేలు అందించాలి. పంట నష్టం వివరాలను యుద్ద ప్రాతిపదికగా తెప్పించుకుని పూర్తిస్థాయి పరిహారం అందించాలి. పంటల బీమా పథకాన్ని ఆలస్యం లేకుండా వెంటనే అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గంట అశోక్, రాష్ట్ర నాయకులు కొక్కు దేవేందర్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, గడ్డమీద ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, నాయకులు పత్తి స్వామి రాజ్ లక్షింపురం రాజు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమిలో చేరిన లోక్ సత్తా



**విశాఖపట్నం, మార్చి 20 (నిఘా న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ లో మరో పార్టీ ఎన్డీఏ కూటమి లో చేరింది. ఈ విషయం ను లోకసత్తా అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ్ తెలిపారు. లోక్‌సత్తా మద్దతు తో అరాచక పాలనకు చరమగీతం పాడి, అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడేవారికి ఓటేయాలని జయప్రకాష్ నారాయణ పిలుపు ఇచ్చారు. ఎన్డీఏ కూటమి ఏపీకి మేలు చేస్తుందని విశ్వాసం ఉంది. సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి, పరిశ్రమలకు అవకాశం కల్పిస్తారనే నమ్మకం ఉంది కనుకే ఈ కూటమి కి మద్దతు ఇస్తున్నాం అన్నారు. రేపు నా మీద కూడా చాలా పెద్ద విమర్శలు వస్తాయి. నాపై కూడా కులం ముద్ర వేసి తిట్టేవాళ్లు ఉంటారు. కానీ భయపడే ప్రసక్తి లేదు. నిజాయితీగా రాష్ట్ర భవిష్యత్ కోసమే ఈ నిర్ణయం అని లోక్‌సత్తా నేత జయప్రకాష్ నారాయణ ప్రకటించారు.

## వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవం

### భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా సాగిన రథయాత్ర



**కోరుకొండ, మార్చి 20 (నిఘా న్యూస్):** కోరిన కోరికలు నెరవేర్చే కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. బుధవారం కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కల్యాణోత్సవంలో భాగంగా నిర్వహించిన రథోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయంలో పూజలు చేసి అనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించిన అనంతరం పల్లకిపై రథం వద్దకు తీసుకుని వెళ్లి రథంలో ఆశీనులను చేసి గోవింద నామ స్మరణల మధ్య రథోత్సవం ప్రారంభించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ కోరిన వరాలను ప్రసాదించే దేవునిగా కోరుకొండలో వెలసిన స్వయంభూ శ్రీ లక్షి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవానికి చుట్టుప్రక్కల ప్రాంతాలతో పాటు రాష్ట్రంలో అనేక ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆశీస్సులతో వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి పీఠం అధిరోహిస్తారని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి రాజాకుటుంబ సభ్యులు,భారీ స్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లు దాటిన.. చిన్నారులకు ఎస్బిఐలో జీరో అకౌంట్

### తల్లాడ సీఎస్పీ నిర్వాహకురాలు నిర్మల



**తల్లాడ, మార్చి 20 (నిఘా న్యూస్):** తల్లాడ మండలంలో పదేళ్లు దాటిన చిన్నారులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉచితంగా జీరో అకౌంట్ అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కస్టమర్ సర్వీస్ పాయింట్ నిర్వాహకురాలు సంఘసాని నిర్మల తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఈ అకౌంట్ కోసం పిల్లల ఆధార్ కార్డు, తల్లి లేదా తండ్రి ఆధార్ కార్డు, స్టడీ కండక్ట్ జిరాక్స్, రెండు పాస్ ఫోటోలు అందజేయాలని సూచించారు. 18 ఏళ్లు పైబడిన వారికి కూడా జీరో అకౌంట్ ఇస్తున్నామని, వారు కూడా ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు తెచ్చుకోవాలని వివరించారు. వీటితోపాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ లు చేస్తున్నామని తెలిపారు. సురక్ష బీమాకు 20 రూపాయలు, జీవనజ్యోతికి 436 రూపాయలు చెల్లిస్తే వారికి రెండు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. అదేవిధంగా సంవత్సరానికి 1000 కట్టుకుంటే ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే మరో 20 లక్షలు వచ్చే అవకాశం ఉందని, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com